5. J Koteswararao, NET 14. Champion of Nagarjuna University Athletic Meet. He won the first place in 5 kms, 10 kms, 20 kms and the second place in 1500 mts; member of the 4x400 mts relay team which won the second place. Represented Nagarjuna University in Athletics. He stood first in the Open State Meet (Men) in 5 kms event at Vizag. He got the third position in the CM Cup in 5 kms held at Nellore. He won the first position in the cross country event in Nagarjuna University and participated in the All-India Cross Country Meet held at New Delhi.

6. P Jyotendra, Final B.A., stood first in triple jump, second in long jump, third in 200 mts and was a member of the 400 mts relay team which won the first place in the Nagarjuna University Athletic Meet.

7. M Ashok, Final B.A., stood first in 110 hurdles and 400 hurdles in Nagarjuna University Athletic Meet. He was a member of 4x100 mts relay team which won the first place. He stood second in 400 mts hurdles in the Open State Meet held at Vizag.

8. P Bapuji stood first in 1500 mts, second in 800 mts and second in 5 kms and 10 kms in the Nagarjuna University Athletic Meet. He stood second in the cross country event in Nagarjuna University and represented the Nagarjuna University cross country team at the All-India Cross Country Meet held at New Delhi.

9. V V Kiran represented Nagarjuna University in football. He stood third in long jump and was a member of the 4x100 mts relay team in the Nagarjuna University Athletic Meet.

10. Mastan Rao, a member of ALC Athletic Team, won the third position in decathlon and polevault.

11. K Vijay represented Nagarjuna University in lawn tennis consecutively for the third time.

12. Rajesh represented Nagarjuna University in table tennis for the second time in succession.

13. B Samuel, II B.A., represented Nagarjuna University in hockey.

14. P Raj Gopal, III B.A., represented and captained Nagarjuna University hockey team. He represented the University twice.

**-- *JV Nagendra Prasad***
Director of Physical Education



M.A., Final (English Literature)



M.A., Final (Social Work)



M.Sc, Final (Electronics)



III B.A. (DGH, DEH, DEM and DET)



III B.Sc. (DML)



III B.Sc. (DP)



III B.Sc. (DC)



III B.Sc. (DB)



III B.Sc. (DZ and DZF)



III B.Sc. (DEP)



III B.Sc. (DCP)



III B.Com. (DO)



Senior Intermediate (RA)



Senior Intermediate (RM)



Senior Intermediate (RMY)



Senior Intermediate (RMC)



Senior Intermediate (RB)



Senior Intermediate (RCP)



Senior Intermediate (RH)



Fr Controller of Examinations with his staff



Co-workers with Fr Vice-Principal (Degree)

తెలుగదేల యన్న దేశంబు తెలుగేను
తెలుగు వల్ల భుండ తెలుగొకండ
ఎల్ల నృపులు గొలువ ఎరుగవే బాసాడి
దేశ భాషలందు తెలుగు లెస్స

-- శ్రీకృష్ణదేవరాయలు

# తెలుగు కవితా సారస్వత కోకిల రాగమాలికలు

" నర్తకుని నాట్యాలు - గాయకుని గానాలు
ధార్మికుని దానాలు - పండితుని భాష్యాలు
వర్తకుని వ్యాజ్యాలు - వకీళ్ళ వాదాలు
చిత్రకుని చిత్రాలు - అంగనా అందాలు
కర్షకా ! నీ కళ్లు కదిలినన్నాళ్ళే "

-- కాళోజీ

# ప్రస్తావన

"కవిర్మనీషి పరిభూః స్వయం భూః"

"నా నృషిః కురుతే కావ్యమ్"

కవయః క్రాంత దర్శనః - అని కవుల మీద ఉండే లోకోక్తులు. కవులు స్వయంగా పరమాత్మలనీ, ఋషులనీ, భవిష్యద్రష్టలనీ వాటి అర్థం. సృజనాత్మక శక్తి అనేది దైవ దత్తం. జన్మజన్మల సుకృతఫలం. కవులకి భూత, వర్తమాన, భవిష్యత్తులను దర్శించగల ప్రజ్ఞా చక్షువు ఉంటుంది.

కవిత్వం అక్షరకళ. అక్షరం పరబ్రహ్మ స్వరూపం. కవి లేదా రచయిత తను వ్రాసిన ప్రతి అక్షరాన్ని చూసుకొని బ్రహ్మానందాన్ని అనుభవిస్తాడు. ఆ ఆనందంకోసమై ఆమరణాంతం రచనలు చేస్తూ ఉంటాడు. అలాంటి రచనా కోవెలలోని కోకిల కుహూ కుహూ రాగాలాపనలే **లొయోల '98** వార్షిక సంచికలోని కవితా, సారస్వత, సాహిత్య రాగమాలికలు.

ఈ సంచికలో విద్యార్థులు తమ స్వచ్ఛంద ఆవేశాన్ని ప్రకటించారు. ఉప్పొంగే అనుభూతులను ప్రదర్శించారు. ఊహాత్మక వాసనలని దర్శించారు. ద్విగుణీకృత ఉత్సాహంతో తమ మనోభావాలని అభివ్యక్తం చేశారు. సంఖ్యా పరిమితి దాటి వచ్చిన రచనలని పరిశీలించాము. పరామర్శించాము. రాసిలోను, వాసిలోనూ సమతను పాటించాము. విద్యార్థుల స్థాయి నిష్పత్తుల ప్రకారమే ఇతివృత్తాలను ఎంపిక చేశాం. సాహిత్యం, సారస్వతం క్రిందికి వచ్చే అనేక ప్రక్రియలని పరిచయం చేశాం. విద్యార్థుల సృజనాత్మకతలోని దోషాలను గణించడం కంటే వారి గుణాలను మనసారా అభినందించగలరని మనవి. సంచికలోని ముద్రారాక్షసాలు ఏరివేయగా కోటికి ఒకటి తప్పించుకొన్నవేగానీ కోరి వదిలినవి గావని గ్రహించగలరు.

ఈ వార్షిక సంచికలో వారి నిష్పత్తికి తగిన రీతిలో విద్యార్థినులు తమ అనుభూతులను పంచుకోలేక పోవడం విచారణీయాంశం. మున్ముందు ఈ లోటును భర్తీ చేయగల బాధ్యత వారిపై ఉంది.

యధాప్రకారంగా పరిశ్రమించి తెలుగు విభాగంలోని అంశాలన్నీ చక్కగా పఠన యోగ్యంగా కూర్చాము. అనుసంధానంలో తలెత్తిన సందేహాలనీ, సమస్యలనీ పరిష్కరించడంలో డా॥ గుమ్మా సాంబశివరావు గారి సహాయ సహకారాలు చాలా విలువైనవి. విషయ పరిమితిపై, విశ్లేషణపై తగిన సూచన లిచ్చిన వార్షిక సంపాదకులు పి.రామానుజం గారి సేవలు కొనియాడదగినవి. వీరిద్దరికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

చివరగా ఈ సంచికలోని అక్షరమాలికలన్నింటిని దేశమాత, మానవ సేవా సౌభాగ్యవతి, మహాత్మురాలు, మననీయ, మహోన్నత జీవి కారణజన్మురాలైన మధర్ థెరిస్సాకు అంకితమిస్తూ తెలుగు విభాగం తరపున నమస్సులు సమర్పిస్తున్నాం.

**డా॥ వీరంరెడ్డి గోపాలరెడ్డి**

# విషయసూచిక


| | | | పుట |
|---|---|---|---|
| మదర్ | -- ఆర్. భాస్కరరావు | AZ-22 | 1 |
| ఛలోక్తులు | -- ఎమ్. జగదీశ్వరరావు | DEH-5 | 1 |
| లొయోల | -- టి. అరవింద్ | DO-77 | 2 |
| జంట ప్రశ్నలు-ఒకే జవాబు | -- పి.ఎస్.సుదీప్ | TM-20 | 2 |
| ఉపమ | -- బ్రదర్ డి. మైఖేల్ | TA-20 | 3 |
| అక్షరం | -- వి. మారయ్య | TA-38 | 3 |
| అవును | -- బి. కుటుంబరావు | RB-60 | 3 |
| సంద్రం | -- బి. సందీప్ | TB-68 | 3 |
| ప్రియా...నీవొస్తావని | -- ఎస్.రామ జోగారావు | AML-09 | 3 |
| ప్రేమగులాబి | -- కె.నాగేంద్రబాబు | NO-68 | 3 |
| మదర్‌ప్రేమ | -- ఎమ్.అప్పలనాయుడు | RMY-86 | 4 |
| నివాళి | -- సిహెచ్.ఆర్. విజ్ఞానకుమార్ | DZ-8 | 4 |
| స్నేహం | -- వై.జోసఫ్ | AML-23 | 5 |
| నవ్వులు-పువ్వులు | -- కె.వి.కుమార్ రెడ్డి | AEP-40 | 5 |
| విద్య | -- ఎమ్.బ్రహ్మరాజు | AZ-2 | 6 |
| ఎవరో తెలుసా? | -- ఇ.చంద్రశేఖర్ | NP-34 | 6 |
| నిరుద్యోగి | -- జి.చంద్రశేఖర్ | DB-48 | 7 |
| శ్రమయేవజయతే | --ఎమ్.వి.రజనీకాంత్ | NML-44 | 8 |
| కళాశాలను నేను | -- ఎల్.ఎస్. సుభాకర్ | NP-17 | 8 |
| సువర్ణభారతి నీవెక్కడ | -- పి.పవన్‌కుమార్ | NGH-20 | 9 |
| ప్రేమతత్వం | -- కె.వి.కుమార్ రెడ్డి | AEP-40 | 9 |
| జన్మభూమి | -- డి.ఎస్.కుమార్ | RMY-2 | 10 |

| | | | |
|---|---|---|---|
| అమ్మ | -- పి.ఎస్.ఆనంద్ | AML-58 | 10 |
| గురువు | -- బి.ప్రసాద్ | RMC-54 | 11 |
| ప్రేమ సన్నిధి | -- పి.రాజ గోపాల్ | DGH-20 | 11 |
| స్నేహం | -- వి.శశికుమార్ | TA-24 | 11 |
| వేశ్య | -- పి.ఎస్.ఆనంద్ | AML-58 | 12 |
| జీవితమంటే | -- కె.సుందర శేఖర్ | RMY-62 | 12 |
| స్వర్ణోత్సవాలు | -- డి.కుమార్ | ACP-36 | 13 |
| స్వర్ణ భారతి | -- డా॥ఎన్.అప్పన్న | Reader in Botony | 13 |
| నిరీక్షణలో | -- ఎమ్.డి.ఫిరోజ్ ఖాన్ | DZ-14 | 14 |
| ప్రేమలేఖిని | -- టి.కె. కుమార్ రెడ్డి | TH-5 | 14 |
| జననీ స్థితి ఏమిటి ? | -- టి.కరుణాకర్ | NEH-3 | 15 |
| అమృతం | -- బి.రాజు | RB-2 | 15 |
| ప్రియా | -- ఆర్.వి.కుమార్ | AET-20 | 15 |
| ట్రిక్స్ విత్ మల్టీప్లైస్ 3 అండ్ 9 | -- కె.సిహెచ్. పేరిరెడ్డి | RMC-29 | 16 |
| ఆంధ్ర లొయోల కాలేజి | -- పి.కనోజ్ | TA-55 | 16 |
| యౌవనం | -- కె.రాజేష్ కుమార్ | RB-29 | 17 |
| మనకేమైంది | -- కె.సుబ్బారావు | AET-13 | 17 |
| వద్దు వద్దు | -- ఎమ్.శ్రీనివాస రెడ్డి | TH-30 | 18 |
| ఎక్కడ నీవు | -- పి.కృష్ణ కిషోర్ | NO-22 | 18 |
| అరుణ కరుణ | -- కె.నాగభూషణం | AEH-5 | 19 |
| ఏమని ఏముందని | -- టి. శ్రీనివాస్ | TYPIST | 19 |
| గాయపడ్డ హృదయం | -- ఎమ్. బాలరాజు | RMY54 | 20 |
| దేవునిదూత | -- పి.రాజేంద్ర | NET-13 | 21 |
| ఎన్నాళ్లోయ్ నేస్తం | -- ఎమ్.వి. రజనీకాంత్ | NML-44 | 21 |
| 64కళలు | --సేకరణ : జి.వి.యస్.సాయిబాబు | AML-57 | 22 |

| | | | |
|---|---|---|---|
| అంతరంగాలు | -- ఎమ్.శ్రీకాంత్ | DB-1 | 22 |
| నా అమ్మ | -- వి.వరప్రసాద్ | DB-32 | 23 |
| స్వేచ్ఛ | -- వై.యన్.వి.యస్.కిరణ్ కుమార్ | D0-56 | 23 |
| పిలిచిన పలుకవా | -- జె. సుందర్ | NEP-11 | 24 |
| గుడ్ బై | -- పి. వాణిశ్రీ | MAT-13 | 24 |
| కాలేజి-టీనేజి | -- టి.జె. సుకుమార్ | NGH-3 | 25 |
| ప్రేమ | -- డి.రత్నకుమార్ | AEH-9 | 25 |
| భావాత్మకం | -- జె.జాన్ | DEH-16 | 25 |
| నేటి భారతం | -- ఎమ్.వి. సురేష్ రెడ్డి | DML-42 | 26 |
| పొదుపు | -- కె.వి.సారథి | B.Com Controller of Exams | 27 |
| చెడుచూడకు | -- కె.క్రీస్తుదాస్ | Department of Botony | 28 |
| స్వార్థత్యాగం | -- టి..జోనాస్‌రెడ్డి | DET-10 | 29 |
| అంతా ఉచితం | -- సేకరణ : ఎ.చార్లెస్ ఫ్రాన్సిస్ | TA-7 | 30 |
| మనసు | -- ఎమ్.ఆంటోనీ | No-32 | 31 |
| ప్రేమకు నిర్వచనం | -- కె.ఆంటోనీ జార్జి | DEP-37 | 32 |
| ప్రజాస్వామ్య వ్యవస్థ | -- పి.వినయరంజన్ | RMC-35 | 34 |
| (అ)వినీతి | -- జి. శ్రీధర్ రెడ్డి | NP-13 | 35 |
| ఆత్మవిశ్వాసం | -- ఐ.రాజేష్ | RMY-70 | 37 |
| అమ్మ బొమ్మ | -- ఐ.రాజేష్ | RMY-70 | 38 |
| అనుభవం | -- యమ్.పవన్‌కుమార్ | RMY-65 | 38 |
| కళాత్మక వ్రాతపరీక్షలు | -- డా॥వి.గోపాలరెడ్డి | Dept. of Telugu | 39 |
| వార్తలో లొయొలైట్ | -- ఎమ్.శ్రీనివాసరావు | RH-41 | 44 |
| మన స్వాతంత్ర్యం | -- టి.డి. జాన్సన్ | RMY-50 | 45 |
| ప్రాణాలు తీసే మందుపాతరలు | -- ఎమ్.వి.ఎన్. చక్రధరరావు | NO-46 | 46 |
| పగిలిన హృదయం | -- డి.విజయ్ | NZF-45 | 48 |
| ఐదు పదుల భారతం | -- ఎస్.చినబాబు | DP-70 | 49 |

# మదర్

ఓ విశ్వజననీ, కరుణామయీ ....
విశ్వమాతగా, ప్రపంచశాంతి దూతగా ...
అభాగ్యులను ఆదుకునే కరుణామూర్తిగా ...
నిరుపేదల పాలిటి పెన్నిధిగా ....
నీవు చేసిన సేవ మరువలేనిది.
నిర్మల తత్వానికి మారుపేరైన ఓ మదర్ !
నీవు లేని క్షణం ఊహించలేనిది
ఎదుటి వ్యక్తి ముఖంలో సంతోషమే
నీ సంతోషంగా చూసుకునే ఓ దైవ స్వరూపిణీ !
నీవు లేని లోటు తీర్చలేనిది ..
"మానవ సేవే మాధవసేవ" గా భావించి
ఎదుటి వారికి సేవ చేస్తూ వారిలో దైవాన్ని
చూసుకున్నావు.
'ప్రపంచమే నా కుటుంబం' అంటూ
నీ గురించి నీవు ఆలోచించక, నీవు చేసిన సేవ
నిరుపమానం, అనితరసాధ్యం, వర్ణించనలివిగానిది.
ఏ దేశానో పుట్టి ఈ దేశాన కాలిడినావు.
ఏ జన్మబంధమో ఈ "భారతీయ అనుబంధము"
భౌతికంగా మాకు దూరమైనా
మా హృదయంలో నీవు శాశ్వతంగా నిలిచిపోతావు



**R Bhaskara Rao**
AZ : 22

# ఛలోక్తులు

| | | |
|---|---|---|
| పిల్లలు రాసే పాలు | - | బలపాలు |
| మనుషులు చేసే పాలు | - | పాపాలు |
| ఎండాకాలపు పాలు | - | తాపాలు |
| నూనెలుండే పాలు | - | పీపాలు |
| బట్టీ పట్టే కాలు | - | ఎక్కాలు |
| | | |
| పురుషులు తొడిగే కాలు | - | చొక్కాలు |
| విశ్వాసాల కాలు | - | శునకాలు |
| నవమికి చేసే కాలు | - | పానకాలు |
| | | |
| చేపలుపట్టే లాలు | - | గాలాలు |
| నట్టింట్లో ఉండే లాలు | - | దూలాలు |
| సంఘంలో ఉండకూడని లాలు | - | కులాలు |
| దేవునికిచ్చే లాలు | - | నీలాలు |
| | | |
| హుషారైన కారు | - | కుర్రకారు |
| సంచరించే కారు | - | షికారు |
| డబ్బున్న కారు | - | షావుకారు |
| నమ్మకూడని కారు | - | పుకారు |

**M Jagadeeswara Rao**
DEH : 05



అడుసు త్రొక్కనేల ? కాలు కడుగనేల ?

## లొయొల

ఆంధ్రావని అంతటా ఆవిర్భవించి అఖిలాం
ధ్రప్రజనీకం గర్వించే సంస్థల
లో ఒకటిగా ప్రసిద్ధి చెంది
యోగ్యమైన కీర్తి ప్రతిష్ఠల ముంగిట్లో వి
లాసమైన జీవనాన్ని విద్యార్థుల
కందించే ప్రయత్నంలో అనేకమంది క
ళాకారుల్ని, విజ్ఞానవంతులను వి
శాల భావాలు గలవారిని సువిశా
ల భారతావనికి అందిస్తున్న లయోలకు
అభినందనలు తెలియజేస్తున్నాం.
ఐదు సంవత్సరాల జీవనాన్ని ఒక
గొప్పవరంగా స్వీకరిస్తూ శెలవు
తీసుకుంటున్నాము.

*T Aravind*
**DO 77**

## జంట ప్రశ్నలు - ఒకే జవాబు

1. మామిడి వేసవిలో ఎందుకు పూస్తుంది ?
బాలుడు పశువుల వెంట ఎందుకు వెళతాడు ?
జ. "కాయుటానికి"
2. అరటితొక్క మీద కాలేస్తే ఏమవుతుంది ?
క్రికెట్‌లో ఫీల్డర్ దగ్గరకొచ్చిన బంతిని ఏం చేస్తారు ?
జ. "పడతారు"
3. హొటలుకెళ్ళి ఇష్టపడి తినేది ఏది ?
చూడచక్కని పుణ్యక్షేత్రమేది ?
జ. "పూరీ"
4. పాలిచ్చే ఆవును మీరు నరుకుతారా ?
పాపంచేసినవారు వెళ్ళే చోటు ఏది ?
జ. "నరకము"
5. పిల్లి నిద్ర నటిస్తుంది ఎందుకని ?
పాప నిద్రలేస్తుంది ఎందుకని ?
"పాలకోసం
6. బడి పిల్లవాడు ఏడుస్తున్నాడు దేనికి ?
మూగవాడు సైగ చేస్తున్నాడు దేనికి ?
జ. "పలకలేక"

*P Stanley Sudeep*
**TM 20**





## ఉపమ

పేపరు అనే సారవంతమైన నేలలో
విత్తనాలు అనే అక్షరాలను
పెన్ను అనే చేతితో నాటుతూ
ఏకాగ్రత అనే ఎరువును చల్లితే
మార్కులు అనే ధాన్యరాశిని పొందుతాము

***Br D Mykhel***
**TA 20**

## అక్షరం

ఓ ప్రియతమా !
"రాతియుగానికి నాతి యుగానికి సాక్ష్యం అక్షరం
జాతి వెలుగుకు నీతి నెలవుకు పునాది అక్షరం
మానవ ప్రగతికి జీవన స్రవంతికి వారధి అక్షరం"

***V Mariah***
**TA**

## అవును

ఓ ప్రియతమా !
ప్రేమంటే నువ్వున్నప్పుడు కాలాన్ని, నువ్వు లేనప్పుడు
నవ్వును పారవేసుకోవడమే"

***B Kutumba Rao***
**RB 60**

## సంద్రం

నువ్వు ఉప్పెనల్ని దాచుకున్న సంద్రానివి
తుపానుల్ని దాచుకున్న వాన చినుకువి
అగ్ని పర్వతాన్ని దాచుకున్న మంచు ద్వీపానివి
గాయపడ్డ భూగోళాన్ని హత్తుకునే అమ్మవి
నువ్వు చిరునవ్వు చిందిస్తే
పాలపుంతలు చల్లనవుతాయి
నువ్వు కన్నీరొలికిస్తే
ఆకాశం, ఆర్ద్రమౌతుంది

***B Sandeep***
**TB 68**

## ప్రియా........... నీవొస్తావని

కలలు కనే నాకళ్ళు వాకిళ్ళలో
ముత్యాల మండపం వేశాను ప్రియా నీవొస్తావని
చిరుజల్లుకు సైతం కలవరపడిన నా కనులు
ఆత్రంగా వెదికాయి ప్రియా ! నీవొస్తావని
నా హృదయం సైతం ముత్యం చిప్పగా
చేశాను ప్రియా ! స్వాతిచినుకై నీవొస్తావని
తడిచిన ముద్ద మందారము
చెప్పింది ప్రియా విరిసిన చామంతిలా నీవొస్తావని
మేఘం చాటు చంద్రుడు చెప్పాడు
ప్రియా చల్లని మంచులా నీవొస్తావని
రాత్రంతా వేచి ఉన్నా! కన్నులు కాయలు కాచేలా
ప్రియా ఉదయించే సూర్యునిలా నీవొస్తావని
నిరీక్షిస్తాను ప్రియా యుగయుగాలు నీవొస్తావని

***S Rama Joga Rao***
**AML : 9**

## ప్రేమ గులాబి

నేను చూడగానే నా మనసుకు నచ్చిన 'గులాబివి నువ్వు'
కాని నా మనసులో కొలువున్న ఈ "ప్రేమ గులాబి"
నా కడపటిశ్వాస వరకు రాలని గులాబి
తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా ఈ జగతిలో
నిలవాలి నువ్వు కలకాలం



***K Nagendra Babu***
**No 68**



## నివాళి

ఛిద్రమైన గుండెలోంచి
చివ్వున పైకెగసిన
ఆర్తనాదం
అమ్మా
  అన్నార్తుల నాదుకునే హస్తం
  తెగి క్రిందపడింది
  అనాథ బాలలను లాలించే చిరునవ్వు
  చెరిగి పోయింది
  వృద్ధులకు ఊతమిచ్చే కర్ర
  శాశ్వతంగా విరిగిపోయింది
  విశ్వశాంతి కోసం కనే కల
  చెదరిపోయింది
  దీన బాంధవి
  అంతర్ధానమయ్యింది
  పరలోక తండ్రి ప్రేమలేమితో బాధపడుతూ
  అమ్మను తీసుకెళ్లాడు.

***కీ.శే. మదర్ థెరిస్సాకు నివాళులతో***

*Ch R Vignana Kumar*

**DZ 8**

## మదర్ ...... ప్రేమ

మదర్ అందరికి అమ్మ
అమ్మ చూపింది అందరిపై ప్రేమ
ప్రేమను పెంచుకోవాలని ఆశ పడింది
ఆ ఆశతోనే లొరెటో మఠంలో చేరింది
మురికివాడల అభాగ్యులను ఆదరించింది
నిరుపేదలకు, నిస్సహాయులకు నిర్మల్
హృదయ్, శిశుభవనాలను స్థాపించింది.
తన ప్రేమను సేవలద్వారా
ప్రపంచానికందించి లోకం విడిచింది
నీ ప్రేమను కలకాలం ఈ లోకంలో
కొనసాగిస్తాం. అమ్మా !

*M Appala Naidu*

**RMY 86**



## నవ్వులు పువ్వులు

1. ఒక వ్యక్తి :
   ఏవండి! బస్సులు ఎక్కడ ఆగుతాయి
   రెండవ వ్యక్తి :
   బ్రేకు వేసిన చోట

2. భార్య :
   ఏవండి! ఆ వికారంగా ఉండే
   అమ్మాయిని చేసుకోవద్దని
   మీ స్నేహితునికి చెప్పకపోయారా ?
   భర్త :
   ఎందుకు చెప్పాలి ? నా పెళ్లప్పుడు
   నాకు వాడేమైనా చెప్పాడా ?

***K Vinod Kumar Reddy***
**AEP 40**



## స్నేహం

తరగిపోవచ్చు తరుణిపై మోహం
నిలిచిపోవచ్చు సాగేనదీ ప్రవాహం
ఆగిపోవచ్చు అవధిలేని కాలచక్రం
వదలవచ్చు ప్రాణం గడువుకు ముందే దేహం
కోల్పోవచ్చు మంచు తన చల్లదనం
మరిచి పోవచ్చు కోకిల తన కంఠ మాధుర్యం
త్యజింపవచ్చు శిలలు తమ కాఠిన్యం
పొందవచ్చు మృగరాజు ప్రశాంత సాధు వర్తనం
కాని
బెదరక ఆపదల ముందు
చెదరక చెనటి వాక్యములకు
వీడక కష్ట నష్టములకు
నిలుచున్నదే నిజమైన స్నేహం
స్నేహానికి లేదు సమానం
అది అందిన వారిదే భాగ్యం
వెలగాలి స్నేహపు దీపం
కలగాలి అందరికాసౌభాగ్యం

***Y JOSEPH***
**AML 23**



## విద్య

నిన్ను చూసిన మొదటి క్షణం
నే నాశ్చర్య పోయానన్నది నిజం
ఓనమాలు దిద్దిన క్షణం
వణికింది నా చేతి కలం
నీ ఆలయాన్ని చూసిన మొదటి క్షణం
నేను భయపడ్డానన్నది నిజం నిజం
నీలో ఉన్నది అపారమైన ధనం
అది తెలుసుకోలేని నా చిన్నతనం
నేడు కాలంతోపాటు మారింది తరం
దానితో పాటు మారింది మా అంతరం
నీలో కొంత భాగాన్ని చేసుకున్నా కైవసం
అయినా రాలేదు నాకు ఆయాసం
అనుకున్నాను నిన్ను చేసుకోగలనని సొంతం
కానీ తెలుసుకున్నాను నీకు లేదని అంతం
నీవు ................................ విద్యవు
నేను ................................ విద్యార్థిని


*M Brahma Raju*
AZ 02




## ఎవరో తెలుసా ?

మల్లెకాదు కానీ
మల్లె కన్న తెల్లనిది
గులాబి కాదు కానీ
గులాబి కన్న గుభాళింపు కలది
జాబిల్లి కాదు కానీ
జాబిల్లి చక్కదనం కలది
వెన్నెల కాదు కానీ
వెన్నెలంత చల్లనిది
మధువు కాదు కానీ
మధువు కన్నె మధురిమ కలది
ఇంతకీ ఎవరో తెలుసా ?
ఎవరో కాదు అదే నిర్మలమైన
స్వచ్ఛమైన 'స్నేహం'


*E Chandra Sekhar*
NP 34




# నిరుద్యోగి

A మిటి వాచ్‌మెన్ ఉద్యోగమా ?

B గ్గరగా నవ్వాడు ఆఫీసర్

C గ్గుతో సగం చచ్చిపోయాడు వైకుంఠం

D గ్రీలు ఎందుకోయి అన్నాడు ఆఫీసర్

E ంక లాభంలేదనుకున్నాడు వైకుంఠం

F సి ని కదా ఉద్యోగాలు ఎలా వస్తాయి ?

G వితమే సమస్యల వలయం అనుకున్నాడు

H లో ఫ్రెండ్‌ని కలిశాడు

I యామ్ సారీ అన్నాడు

J గమే మాయ

K వలం డబ్బు ఉన్నవాళ్లకే ఉద్యోగాలు ఎక్కడకు వెళ్లినా

L ఎళ్లవయ్యా బాబు

M ఏ చదివిన వారికే ఉద్యోగం లేదు, నీకు

N దుకయ్యా వృధాశ్రమ అన్నాడు

O నమాలు రాని వారికే ఉద్యోగాలు వస్తున్నాయి...

P చ్చి ఎక్కినవాడిలా తిరుగుతున్నాడు వైకుంఠం

Q లో నిల్చున్నాడు

R ఆటమే కాని ......,

S అనే వాళ్లు లేనే లేరు

T త్రాగటానికి హోటల్‌కి వెళితే ....

U రాస్కెల్ అన్నాడు

V ధి లేక రోడ్డు మీదకు వస్తే

WIH 256 అనే నంబరు కారు గుద్దింది

X-ray తీసారు లాభం లేదని చెప్పారు

Y కుంఠం వెళ్లిపోయాడు వైకుంఠం పాపం

Z జిమెంట్ లేకుండా పోయింది, నిరుద్యోగికి



*G Chandra Sekhar*
DB 48

## కళాశాలను నేను ?

కళాశాలను నేను ! లొయోల కళాశాలను నేను !
కళాశాలను నేను ! ప్రగతిశీలను నేను !
విజయవాడ పట్టణమున వెలసిన సురభిళ సుమడోలను
నేను !

నవచైతన్యపుకాంతులను నేను వెదజల్లుతాను
విజ్ఞానపు వింత పరిమళాలను నేను విరజిమ్ముతాను !

నీరధిని నేను ! వారధిని నేను !
తరాలను అంతరంగాలను కలిపే తరంగాలను నేను !
అజ్ఞానానికి చరమగీతం పాడుతాను
నవీనతకు నాందీగీతం పలుకుతాను

నందనాన్ని నేను ! హరిచందనాన్ని నేను !
రసికత నిండారిన హృదయాలకు లలిత స్పందనాన్ని నేను !
సంస్కారానికి నేను సానపెడతాను
సాహిత్యానికి నేను సన్నిధినౌతాను

రాణిని నేను ! వాణిని నేను !
రసాతలానికి రసరమ్యలోకాలను దించే రాణిని నేను !
నా నీడలో విద్యార్థులకు విశ్వదర్శనం చేయిస్తాను
నా తోడుతో యువతకు మార్గదర్శకత్వం వహిస్తాను

కళాశాలను నేను ! లొయోల కళాశాలను నేను !
విజయవాడ పట్టణమున వెలసిన సురభిళ సుమడోలను
నేను !

*L Syam Subhakar*
NP 17



## శ్రమయేవ జయతే

ఆదర్శం కావాలోయ్, నేస్తం
మనకు మహనీయుల ఘనచరిత్రలు
అంబరాన్ని అందుకోవాలని ఉప్పొంగే ఉత్సాహంతో
లక్ష్యసాధనకై ఎదిరించాలి కష్టాన్ని,
భరించాలి బాధల్ని
సంతోషంతో సంబరపడిపోక కష్టాల్లో
నిరాశపడక నిస్పృహ చెందక
అలుపెరుగక లొంగిపోక ఆకలితో ఆశయసాధనకై
వీడని విశ్వాసంతో యుక్తితో
నవచైతన్యంతో నిరంతరం పోరాడాలి
శక్తివంచన లేక శ్రమించాలి
శ్రమయేవ జయతే అనిపించాలి.

*M V Rajanikanth*
NML 44



## ప్రేమతత్వం

ప్రేమ
ప్రేమలాంటిది
వెన్నెలకన్న తెల్లనిది
చంద్రుని కన్న చల్లనిది

తియ్యనిది
తింటే జిలేబి
త్రాగితే షరాబి

గణితం
కూడితే కోటిరెట్లు
తీసేస్తే తప్పవు పాట్లు

రాజకీయం
వెన్నుపోటు కాదు
గుండెపోటు మాత్రమే

ఆయుధం
గుండెలో కత్తి
మెదడులో సుత్తి

పిస్తోలు
పేలితే ప్రమోదం
పేలకపోతే ప్రమాదం

రంగు
యౌవనంలో ఇంద్రధనస్సు
వయసు మళ్లితే
కారునలుపు

దోమ
రక్తం పీల్చును
బలహీనత తెచ్చును

చీమ
చిరాకు కలిగించును
పరాకు మిగుల్చును

కోమా
బ్రతికితే కోవా
లేకుంటే చావా!

పునుగు
తింటే ఏనుగు
లేకుంటే పీనుగు

ఒప్ప
ప్రేమిస్తే తప్ప
అందరికీ తెలియచెప్ప



*K Vinod Kumar Reddy*
AEP 40

## సువర్ణ భారతీ నీవెక్కడ !!

సువర్ణోత్సవ సంబరాలు
అంబరాన్ని తాకుతున్నా ......
నా మనసెందుకో తన్మయత్వం చెందలేకపోతుంది.
అయినా ........
అడుగడుగునా ఆనందాలే ..
ప్రతి ఇంటా సంబరాలే
ధనికుడు రమ్ములో రంజుగా మునిగితే .......
పేదవాడు మాత్రం ఆనాటి కూటికోసం కండలు
కరిగిస్తూనే ఉన్నాడు
పేదవాడి ఆకలి తీరదు.
ఈ దేశం ఏనాటికీ మారదు.
ఎందుకంటే !!! ....
రాజకీయం రాజ్యంఏలే దేశంలో ......
రౌడీలు రంగులు జల్లే కాలంలో
రామరాజ్యం బహుశా ఏ నాటికీ రాదేమో !
అదిగో ....
భరతమాతను తుపాకుల ఒడిలో,
అరుణ వర్ణపు వస్త్రం కప్పి ....
గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య సజీవంగానే !! ...
బంధించి పూజలు చేస్తున్నారు !
ఇది ఎరిగిన శాంతి కపోతం ...... ఎగురకపోతే ...
తరిమి తరిమి మరీ ఎగురవేస్తున్నారు !
కాని నాకేమో ! .......
అనాథ శవాల ఊరేగింపులా ......
ఉత్సవాల సంబరాలు జరుగుతున్నట్టుగా .......
జాతీయగీతం వినిపిస్తున్న, విషాదగీతం.......లా
అనిపిస్తుంది
బంధింప బడిన భారతమాత
ఇంకా రోధిస్తూనే ఉంది



*P Pavan Kumar*
NGH 20

## అమ్మ

శుభసంకల్పం దాల్చినవేళ
అందమైన రేయి
భూమిపై కోటిసూర్యుల వెలుగుకు
మించిన కాంతి ఉద్భవించె.
ఆ కాంతియే అమ్మ
మానవ రూపాలకు మూల మార్గం
కోటిజనుల అవతార స్తంభం
నవ మాసాలు నిన్ను మోసిన తల్లి
(లోక) కళ్యాణానికై ఈ లోకమునకు మార్గం
చూపిన తల్లి
నీ బాగుకై తాను నిలువెల్ల కరిగిపోయి
కాంతిని వెదజల్లు మురిపాల మల్లి
నీ సంతోషము కోసం తన సంతోషమును
బలియిచ్చే తల్లి
నిన్ను కన్నతల్లి
అక్షరాలలోన ఓనమాలు మెదలిడు అమ్మతోనే
'అ' అనగా అమ్మ అని
మీ దృష్టిలో ఏమోగాని నా దృష్టిలో అమ్మలేని
వాడు ఏ మీను లేనివాడు
అమ్మ అనే సిరిసంపద పొందిన వాడను
ఆమె ప్రేమ పొందుటకై మరుజన్మ
కొరకై వేచియున్నాను.

ఆమె ఈ భూమిపై వెలసిన కాంతిరేఖ
అమ్మ ... అమ్మ



*Anand P S*
**AML 58**

## జన్మభూమి

"మన జన్మభూమి బంగారు భూమి
పాడిపంటలకు పసిడి రాసులకు
కళకళలాడే జననీ మన జన్మభూమి"

అధికార దాహపు అస్థిర ప్రభుత్వాలు
దేశ ప్రగతిని దహించే కుంభకోణాలు
ఆర్థిక స్థితిని సమాధి చేసే స్కామ్‌లు
మతోన్మాద శక్తులనే చురకత్తులు
లౌకికత్వాన్ని బలిచేసే ఊచకోతలు
నరరూప రాక్షస ప్రతీకలైన బాంబ్ బ్లాస్టింగ్‌లు
పొరుడి పరాభవానికి, అగాదాలలోని
దేశాభివృద్ధికి,
మరో బానిసత్వ బ్రతుకులకు ఆహ్వానాలు
పశువుల గడ్డితిని పశువులైన
నేతల గోతులకు కట్టాలి పాడె
దివికెగసిన నిత్యావసర వస్తువుల ధరలు,
ప్రత్తిరైతుల ఆత్మహత్యలు
దేశపు వెన్నుముకను విరుస్తూ ఉంటే
ఎక్కడున్నాయి పసిడి రాసులు ?
ఎక్కడ ఉన్నాయి పాడిపంటలు.

*D Syam Kumar*
**RMY 2**





ANDHRA LOYOLA COLLEGE
REF. LIBRARY, VIJAYAWADA.

## గురువు

సముద్రము లాంటి ఈ జగములో
గురువు అనే నావ నన్ను ఒడ్డున చేర్చింది
ఆ ఒడ్డున ఆకలి అనే రాకాసి
నన్ను పట్టి పీడిస్తుంటే
అమృతము లాంటి విద్య ఖడ్గమై
ఆ రాకాసిని కాతమార్చి నాకు
ప్రాణభిక్ష పెట్టింది

**B Prasad**
RMC 54

## స్నేహం

ఉదయించే సూర్యుడు
వికసించే పువ్వు
విరబూసిన వెన్నెల
కలసిన స్నేహం
అందంగా ఉంటాయి
ఆనందాన్నందిస్తాయి
కాని
సూర్యుడు అస్తమిస్తాడు
పవ్వు వాడిపోతుంది
వెన్నెల వెళ్లిపోతుంది
మరి స్నేహం శాశ్వతంగా నిలిచే ఉంటుంది

**V Sasi Kumar** TA 24



## ప్రేమసన్నిధి

దేహమనే దేవాలయంలో
దైవమనే మనసే ప్రేమ
దేవత పలికే తథాస్తుల పెన్నిధి
ప్రేమ భావులకుల కదే సన్నిధి
హృదయాన్ని పులకింపజేస్తుంది
శరీరాన్ని స్పర్శింపజేస్తుంది.
క్షణాలని యుగాలుగా మారుస్తుంది
యుగాలని క్షణాలుగా చేస్తుంది.
మాయజేస్తుంది. మరుపును పెంచుతుంది.

**P Raja Gopal**
DGH : 20

## వేశ్య

అనాదిగా విశాలప్రపంచంలో అంధకార
జీవితాన్ని సాగిస్తున్న మూగ మనుషులు వేశ్యలు
జీవితానికి పునాది లేక బ్రతకడానికి మార్గంలేక
శవాల్లా బ్రతుకులు సాగిస్తున స్త్రీ మూర్తులు వేశ్యలు
వేశ్య
    ఇది సమాజం వాళ్లపై వేసిన ముద్ర
    లేదు వాటికి నేటివరకు నిద్ర
వేశ్య అనగా రెండక్షరాల పాపపు మాట యని
తమ జీవితాన్ని అర్పించి మద మగ పిశాచుల
దాహానికి బలి అయిన వీళ్లు సమాజపు చీడపురుగులా!
అవునా! కానే కాదు
శరీర యౌవన తుంపరుల కోసం వారిని అంధకార
ప్రపంచానికి తరిమి వేసిన ఈ సమాజమే వేశ్య
మార్గం చూపించక పరిస్థితుల ప్రభావాన్ని
కల్పించినది ఈ సమాజమే
మనతో నివసించే తోటిప్రాణి అని చూడక డబ్బు
మైకంతో ఆమె జీవితాన్ని చెదరగొట్టిన
ఈ సమాజమే వేశ్య
    అవును ఇది సత్యం
    సమాజం మారాలి వేశ్యల బ్రతుకులు మారాలి
అనాదిగా వస్తున్న ఈ వేశ్యా దాస్యశృంఖలాలు నేడు
తొలిగిపోవాలి
    అందుకు రావాలి ప్రతి ప్రాణిలో అభ్యుదయం
    మరవాలి అందరూ ఈ రెండక్షరాల చీడపదం
అదే ఆమె జీవనావకి చక్కని చుక్కాని

*Anand P S*
AML 58

## జీవితమంటే ?

కొత్తకొత్త కలలను కనడం కాదు జీవితం
కలలను దూరం చేసి నిజానికి దగ్గరగావడమే
చీకటిని చూసి భయపడడంకాదు జీవితమంటే
చిన్నదీపం వెలిగించి చీకటిని తరిమి కొట్టడమే
చదివిన చదువుకు సార్థకత లేదని ఊరుకోవడం
    కాదు జీవితం

చదివించిన వారికి పట్టెడన్నం పెట్టడమే జీవితమంటే
రెండిటినీ స్వీకరించి సంతోషించడమే జీవితం
ఊహల్ని నిజాన్ని చేయడమే జీవితమంటే
గతాన్ని చూసి బాధ పడడంకాదు
కొత్తమార్గం వెంట నడవడమే జీవితం అంటే
కులమతాల మధ్య కొట్టుకు చావడం కాదు
ప్రియురాలి సొంపుల్ని చూసి ప్రేమ గీతాలు
పలకడం కాదు జీవితమంటే
పెంచిన తల్లితండ్రులు పడ్డకష్టాలను గుర్తుంచుకొని
పైపైకి సాగిపోవడమే జీవితం

*K Sundara Sekhar*
RMY 62



## సర్ణోత్సవాలు

స్వదేశీ పరిజ్ఞానం - ఇన్శాట్‌లు, ఆర్యభట్టలు
హరిత విప్లవము - ఆనకట్టలు, పవర్‌ప్లాంట్లు
కొత్త ఫ్యాషన్లు - వింత కట్టడాలు
పాకిస్తాన్‌పై గెలుపు - చైనాలో ఒప్పందాలు
క్రికెట్‌లో కప్పులు - ఒలంపిక్స్‌లో రజతం
హాకీలో స్వర్ణపతకాలు - చెస్ ఛాంపియన్లు
అలీనోద్యమం - పంచశీల సూత్రాలు
ఐక్యరాజ్యసమితిలో ప్రముఖ పాత్ర పోషించాము
అన్నీ, ఎన్నో మరెన్నో సాధించాము కాని
పెట్రోలు పేలుళ్ళు - నడిబజార్లో హత్యలు
మాన భంగాలు - మారణ హోమాలు
మరుగైపోతున్న ప్రజాస్వామ్యం
వెన్నుపోట్లు, స్కాంలు, కుంభకోణాలు
గడ్డితినే మనుషులు - పెరుగుతున్న నల్లధనం
బందిపోట్లు, గూండాలు, రౌడీలు
రాక్షసులు, హత్యలు
వరకట్నపు చావులు, ఆకలిపెడబొబ్బలు
అన్నింటినీ మించి
అతివల నగ్నదృశ్యాలు నడిబజార్లో
సానికొంపల సందుల్లో
బీరు బాటిళ్ళు అంతటా
వీధుల్లో పేదవారు - ధనవంతుల చేతుల్లో దేశం
నిరుద్యోగం, లంచగొండితనం, నిరక్షరాస్యత
కులాల కొట్లాటలు - మతాల మారణ హోమాలు
పతనం అంచున బ్రతుకులు - పడిపోతున్న భారతావని
ఓ లొయోలా విద్యార్థి, యువతుల్లారా, యువకుల్లారా
రండి నిజం తెలుసుకొని
భరతమాతను పటిష్ఠంగా తీర్చిదిద్దుదాం !
ప్రియమైన మహోపాధ్యాయ !
ఇది నేను నా ఆలోచనలు కలంకు పనిచెప్పి వ్రాశాను.

**D Kumar**
**ACP 36**

## స్వర్ణభారతి

అదిగో అదిగదిగో మన జాతీయజెండా
మూడు రంగుల జెండా ముచ్చటైన మనజెండా
గగనతలాన ఎగురుతున్నది
వందేమాతరమంటూ ముందుకు సాగిపోదాం పదరా.
తరతరాలుగా పరపాలనలో బందీలైనాము
దేశ నాయకుల త్యాగఫలాలతో
స్వాతంత్ర్యము సాధించాము
స్వాతంత్ర్యము మా జన్మహక్కని
చాటి చెప్పెను తిలక్ మహనీయుడు
మనమంతా భారతీయులం, మనమంతా
భారతీయులం
ఒకే జాతికి చెందినవారము
తరతమభేదాలెన్నడు ఎంచక
కలసిమెలసి జీవిద్దాం, జాతిగౌరవం నిలబెడదాం.
దేశాలన్నింటిలో మన భారత దేశం
గొప్పదనే భావం చాటి చెపుదాం
జాతిరత్నాలు 'గాంధీ, నెహ్రూ' పటేల్, చంద్రబోసులు
చేసిన త్యాగఫలాలను మరవద్దు
సాక్షులుగా ఎందరో మహనీయులు
ఈ నాటికీ మనముందున్నారు.
మతకల్లోలను అరికట్టండి
పేదరికాన్ని తరిమి తరిమి కొట్టండి
జాతీయ స్రవంతిలో కలవండి
ఉజ్జ్వల భవితను కోరండి మనకు సాటివేరొకరు లేరని
ఆనందంతో
స్వర్ణోత్సవాలను జరుపుకుందాము రారండీ

**Dr N Appanna**
**Reader in Botony**

## నిరీక్షణలో ........

నీ రాకకోసం ..........
మన కలయిక కోసం.......
నిముషాలు నిలువెల్లా తన్మయత్వంతో
నిలబడి చూస్తున్నాయి
మది హృదయ గదిలోంచి బయటికి వచ్చి
అదే పనిగా అల్లాడుతుంది
ఊపిరి ఉత్సాహంతో లోపల ఉండలేక
మాటిమాటికి బైటికి తొంగి చూస్తుంది
ఆకాశం ఆశగా అడుగుతుంది
సాగరాలన్నీ ఒక్కసారిగా చిన్నమంచు బిందువుగా
మారి
అరవిచ్చిన గులాబిరేకుపై నిలబడి
మారాం చేస్తుంది నిన్ను చూడాలని !
ప్రకృతి ఏకాంతంగా ఎదురుచూస్తుంది
మాటలు మౌనమై మైమరచిపోయాయి
అప్పుడే ఆత్రంగా వచ్చిన సూర్యుడు
అంబరాన్ని వీడి రాలేక
నులివెచ్చని పసిడి కాంతుల్ని పంపి
వివరం కనుక్కోమన్నాడు
సూర్యుని అదృష్టానికి అసూయ చెందిన
వెన్నెల అలకపాన్పు ఎక్కింది
కనుపాప నిన్ను ముద్దాడి తరించాలని
పూలసజ్జాతో వేచి ఉంది
నీలిముంగురులతో ఆటలాడాలని
కుదురుగా ఉండలేకుంది పిల్లగాలి
నీ అందాన్ని చూసి అస్తిత్వం పొందాలని
మురిసి విరిసిన పూల గుసగుసలు
పాపం ! వీళ్లెవ్వరికీ తెలీదు
నువ్వు నాలోనే ఉన్నావనీ .... ఉంటావనీ ....
వారు ఎప్పటికీ నిన్ను చూడలేరనీ ! ..........

*Md Firose Khan*
DZ 14

## ప్రేమలేఖిని

ఓ ప్రియతమా !

నీ ఊహల ఆకాశంలో
నేనొక మెరిసే తారనై
నీ మదిలో మెదిలే మధుర
భావాలకు మనోహర కావ్య కవితనై
నీ కనురెప్పల కొనచూపుల వెల్లువనై
నీ హృదయపు చిగురుటాకుపై
హిమబిందువునై
నీ చల్లని పిలుపుల జల్లులకు తడసి
మురిసే స్వాతి ముత్యాన్నై
నీ ఆనంద బాష్పాన్ని
నీ కష్టాల్లో కన్నీటి బిందువునై
జీవితాంతం నీ తోడే ఉండాలని ఉంది నేస్తమా !

*T Kiran Kumar Reddy*
TH 5



## జననీస్థితి ఏమిటి

తెల్లదొరల బెడద వదలి యాభై ఏళ్ళు గడిచాయమ్మా !
అర్ధ శతాబ్ది దాటినా ఆనందానికి అవధులు లేవా తల్లీ !
ముద్దుబిడ్డలను కంటున్నానని మురిసి పోతున్నావా
అధర్మాన్ని, అక్రమాన్ని అంతిమశ్వాస వరకూ పాటిస్తాం
నల్లదొరలందరికి తలలోని నాల్కవైనావమ్మా
హత్యలు, అత్యాచారాలు తక్కువనేగదమ్మా నీ
ఆనందం
హద్దు లేని అవినీతికి అంతర్జాతీయ మార్కెట్టుని
కల్పిస్తాం
మనసు ముందుకు బుద్ధి వెనక్కులాగే
మనుషులను క్షమించుతల్లీ !

**T Karunakar**
NEH 3

## ప్రియా

మరుమల్లెల నా హృదయంలో
మకరందానివి నీవె
ఏకాంతపు నా బ్రతుకు పడవకు
తెరచాపవు నీవె
కాంతి లేని నా కన్నులకు వెలుగురేఖవు నీవె
అంధకారపు నా హృదయ కుహరంలో మెరిసే తారవు నీవె
మూగపోయిన నా గొంతుకలో మౌన రాగానివి నీవే

**R.V. Kumar**
AET 20

## అమృతం

"ప్రేమ అనే సువాసన పూలదండలో
పవిత్రమైన పువ్వు నీవైతే, దారం అవ్వాలని ఉంది"
"మధుర రాగాలు కురిపించే వీణనాదంలో
వీణవు నీవైతే, స్వరం అవ్వాలని ఉంది !"
"నా లోని అవిచ్ఛిన్న అనుభూతులకు, అర్థం కాని
మనోభావాలకు
రూపం నీవైతే, ఆ రూపానికి ప్రాణం అవ్వాలని ఉంది"
ప్రేమకు అర్థం తెలియని నాకు, నీ ప్రేమానురాగాలతో
అర్థం చెప్పావు - ప్రేమికుణ్ణి చేశావు
వాడిపోయిన నా మనసులో అమృతాన్ని పోసి
ప్రేమ అనే బీజాన్ని నాటావు
కులం ఒక అడ్డు గోడైతే, దాన్ని బ్రద్దలు చేసే
వజ్రాయుధం అవుతుంది ప్రేమ.
మతం బాధించే ముళ్ళకిరీటమైతే,
ఆ బాధను తొలగించి, అమృతాన్ని కురిపించే ఇల్లు
అవుతుంది ప్రేమ



**B Raju**
RB 2

## TRICKES WITH MULTIPLES OF 11

| | | |
|---|---|---|
| 1010101 X 11 | = | 11111111 |
| 1010101 X 22 | = | 22222222 |
| 1010101 X 33 | = | 33333333 |
| 1010101 X 44 | = | 44444444 |
| 1010101 X 55 | = | 55555555 |
| 1010101 X 66 | = | 66666666 |
| 1010101 X 77 | = | 77777777 |
| 1010101 X 88 | = | 88888888 |
| 1010101 X 99 | = | 99999999 |

## MAGIC WITH MULTIPLES OF 3 AND 9

| | | |
|---|---|---|
| 3X9 | = | 27 |
| 33X99 | = | 3267 |
| 333X999 | = | 332667 |
| 3333X9999 | = | 33326667 |
| 33333X99999 | = | 3333266667 |
| 333333X999999 | = | 333332666667 |
| 3333333X9999999 | = | 33333326666667 |
| 33333333X99999999 | = | 3333333266666667 |
| 333333333X999999999 | = | 333333332666666667 |

*K CH PERI REDDY*
**RMC 29**

## ANDHRA LOYOLA COLLEGE

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| A - 1 | B - 2 | C - 3 | D - 4 | E - 5 | F - 6 | G - 7 |
| H - 8 | I - 9 | J - 10 | J - 11 | L - 12 | M - 13 | N - 14 |
| 0 - 15 | P - 16 | Q - 17 | R - 18 | S - 18 | T - 20 | U - 21 |
| V - 22 | W - 23 | X - 24 | Y - 25 | Z - 26 | | |

## ANDHRA LOYOLA COLLEGE

| | | |
|---|---|---|
| D | - | 4 + |
| I | - | 9 + |
| S | - | 19 + |
| C | - | 3 + |
| I | - | 9 + |
| P | - | 16 + |
| L | - | 12 + |
| I | - | 12 + |
| N | - | 14 + |
| E | - | 5 + |
| | | 100 |

## I LOVE INDIA

| | | |
|---|---|---|
| I | - | 9 + |
| L | - | 12 + |
| O | - | 15 + |
| V | - | 22 + |
| E | - | 5 + |
| I | - | 9 + |
| N | - | 14 + |
| D | - | 4 + |
| I | - | 9 + |
| A | - | 1 + |
| | | 100 |

*P KANOJ*
**TA 55**

## యౌవనం

మరలి రాని వసంతం
మరుపులేని మధురానుభూతుల సంగమం
గగనతలాన నర్తించే శ్రావణ మేఘంలా
పూతోటని తాకివచ్చిన తెమ్మెరలా
    సాగిపోయే సుందరస్వప్నం - యౌవనం
కోయిల రాగాలతో, పక్షుల పలకరింపులతో
చిగురుటాకుల చిద్విలాసంతో
కడు కమనీయంగా ఆమని సాగితే
ప్రియనేస్తాల సహచర్యంతో
జనించే నూతన భావాలతో
ఆమని సైతం అక్కసు చెందేలా
రసరమ్య భరితంగా సాగే ప్రణయకావ్యం -
యౌవనం.

*K Rajesh Kumar*
RB 29



## మనకేమైంది ?

సమకాలీన సమాజంలో అందరం
సమంగానే కాలిపోతున్నాం
అధికార నేతృత్వం ఎటువైపు  దృష్టి సారిస్తుందో గాని
స్త్రీ హత్యాపాతకాలు, నిరుద్యోగ శాపాలు
దోపిడీలు, దౌర్జన్యాలు
అన్నీ నిర్భాగమాటంగ ప్రేమిస్తున్నాయి
ఒక మానవత్వాన్ని తప్ప
అయినా మనకేం లోటు
    కులాల పేరుతో శూలలతో పొడుస్తున్నాం
    మతం పేరుతో మరణాయుధాలు ఉపయోగిస్తున్నాం
    హత్యకు ప్రతి హత్యలతో
    రాజకీయ దుందుభులు మ్రోగిస్తున్నాం
    ఒక్క ఆశతోనే కోటి ఆశయాలకి దూరమౌతున్నాం
    అయినా మనకేం లోటు
పరిశ్రమలని ప్రవేటీకరణ చేస్తున్నాం
ఉన్నవి అమ్మేస్తున్నాం లేనివి తెచ్చేస్తున్నాం
సంపదను సంపన్నులకే సమర్పిస్తున్నాం
మనం మాత్రం చావకుండా బ్రతుకుతున్నాం
అయినా మనకేం లోటు
    కన్నీటితో పొంతలు నింపుతున్నాం
    బ్రతుకు బొంతలని దులుపుతున్నాం
    ఖంగుతిన్న పాలనలో ఖిన్నులమైఉన్నాం
    అయినా అంటున్నాం బింకానికి
    మాది భిన్నత్వంలో ఏకత్వమని

*Kanakata Subbarao*
AET 13

## వద్దు - వద్దు

కులమతాలు మనకొద్దు
దరిద్రపు రాజకీయాలు అసలొద్దు
దరిద్ర దామోదరులు వద్దు
శుష్కనినాదాలు
ఊకదంపుడు ఉపన్యాసాలు వద్దు
రసంలేని రచనలు, జీవంలేని జోకులు
ధైర్యంలేని విలేకరులు
అవసరంలేని అప్పులు
అనవసరపు సమ్మెలు
కోపాలు, తాపాలు, కొంటె, కోణంగి
కుర్రకారు కోర్కెలు వద్దు వద్దు
విద్యనేర్పడమే మన ధర్మం
విజ్ఞానపు అంచులు చూడడమే మన లక్ష్యం

*M Srinivasa Reddy*
TH 30



## ఎక్కడ నీవు.....?

నువ్వు నా శరీరంలో ఏనాడైతే అర్ధ భాగం అయ్యావో
ఆనాటి నుంచి నా ఎద నిండా నిండి పోయావు
నేను పరుగు తీస్తున్నప్పుడు నాకు కొండంత వేగాన్ని
ఇచ్చి నన్ను ముందుకు నడిపించావు
నేను గొంతెత్తి పాడుతున్నప్పుడు నా పాటలోని సంగీతమై
పాటను మరింత రసమయం చేశావు
నేను క్రీడలలో మునిగి ఉన్నప్పుడు నాకు సరిపోయిన
బలాన్ని ఇచ్చి నాలో విజయాన్ని చవి చూపించావు
నేను చదువుతున్నప్పుడు నాకు తగినంత
కాంతిని ఇచ్చి నన్ను ప్రోత్సాహపరిచావు
నేను నిద్రిస్తున్నప్పుడు నా కలలోని
స్వప్న సుందరివై నన్ను మైమరపించావు
నాలోని ఊపిరివి నీవు, నాలోని ప్రతి అణువు నీవు,
నాలోని భావం నీవు, నాలోని మార్పుకు కారణం నీవు
ఇన్ని ఇచ్చిన నీవు, నిన్ను మరచిన వేళ
నా జీవితం ఇక వ్యర్థం, ఎక్కడ ఉన్నావు నీవు
నిన్ను చూడాలని మనసు ప్రతి క్షణం తపిస్తున్నది.



*P Krishna Kishore*
NO 22

# అరుణ - కరుణ

ఏమని వ్రాయను ? ఎలా వ్రాయను ?
గురువులు అందించె అపూర్వమైన సేవలు
గూర్చి వ్రాయనా ?
స్కామ్‌లు, స్వాహాలు ; చేసే రాజకీయ
నాయకుల గూర్చి వ్రాయనా ?
ప్రేమానురాగాలు పంచే తల్లిదండ్రుల
గూర్చి వ్రాయనా ?
వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించని
బిడ్డలను గూర్చి వ్రాయనా ?
దేశం కాపాడే యుద్ధవీరులు
గూర్చి వ్రాయనా ?

**K Naga Bhushanam**
**AEH 5**



# ఏమని ... ఏముందని ?

కవిత రాద్దామనుకున్నాను
కలం కదలడం లేదు
దేన్ని గురించి రాయాలి ? ... ఏమని ?... ఏముందని ?
అంతరంగం ఆలోచనల మయమయింది.
"డెమోక్రసి" గురించా ?
డెమోక్రసి వట్టి "హిపోక్రసి" అని రుజువయిన ఈ దేశంలో
ఏముందని
పశువులకు కూడా దక్కనీయకుండా
"గడ్డి" ని తింటున్న రాజకీయ నాయకులు ఏం మిగిల్చారని ?
"సెక్యులరిజం" గురించా ?
"అయోధ్య" నే ఆలంబనగా చేసుకొని
అధికారం అనే "అబల" అనురాగం కోసం
తహతహలాడుతున్న వర్తమాన "కీచకులు"న్న
ఈ భారతావనిలో ఏముందని ?
చట్టసభలనే పవిత్ర "దేవాలయాలలో" గూండాలు
అరాచక "అర్చకత్వం" చేస్తుంటే
నిస్సహాయంగా కొలువుతీరి ఉన్న దేవత, మన "స్వర్ణభారతి" ని
రక్షించేదెవరు ? అన్నప్రశ్న ఉదయించి
సమాధానం దొరకక, నా కలం ఆగిపోయింది.

**T Srinivas**
**Typist**

# గాయపడ్డ హృదయం

ఆనందంగా కేరింతలు కొడుతూ తప్పటడుగులు
వేయవలసిన వయసులో నాకేమి తెలుసు
మా అమ్మ సంతోషం నూలుపోగుకు రంగు
పులిమినటువంటిదని
ఆమె కళ్ళలోని ఒకే ఒక ఆశాకిరణం వెనుక లెక్కలేని
కాంతివిహీనమయిన కిరణాలు ఉన్నాయని ....
నేను ఆనాడు ఊహించ లేకపోయాను
ఆమెకు ఉన్న ఒకే ఒక ఆశాకిరణం నేనని మాత్రం అర్థం
చేసుకోగలిగాను.
నా మనసులో పడిన ఒకే ఒక ముద్ర
ఇంటిలో జరిగే రావణయుద్ధం.
తప్పు చేసిన మా అయ్య రాముడయితే
ఏ పాపము ఎరుగని నా తల్లి రావణుడయింది
తుమ్మ మొద్దులాంటి వాడి కాలు ఎప్పుడు ఆమె
ఒంటిమీద నాట్యం చేసుద్దో తెలియదు
ఇది రోజూ ఇంట్లో తంతు
మా అమ్మ కంటికి విసుగుపుట్టిందేమో ఇక
రక్తం కన్నీరుగా కారడం మొదలయింది
దాన్ని చూసి నేను లేడిలా గడగడ వణికేవాడిని.
నా తల్లి స్థితికి తల్లడిల్లేవాడిని
ఏమీ చేయలేని మా అమ్మ నన్ను పట్టుకొని
గుండె బరువుతీరా ఏడ్చేది
అన్నంలో నీళ్లు పోసుకుని తింటుంటే
పిచ్చిది అనుకునేవాడిని కాని కాలేకడుపు
పశువులకు వేసే తవుడు తినే స్థాయికి కూడా
తీసుకురాగలదని గ్రహించలేక పోయాను
పిల్లలను మంచి మార్గంలో పెట్టవలసిన తండ్రే బిడ్డలకు
పేకాట నేర్పిస్తుంటే చూసి
భరించలేక పోయినందుకు కొడుకు చేతిలో తన్నులు
తినవలసి వస్తుందని పాపం
పిచ్చిది ఆలోచించలేక పోయింది
తన్నులు తినీతినీ కట్టెలా అయినా తన గురించి కాక తన
బిడ్డల గురించి ఆలోచించినందుకు పిచ్చిది అని గదిలో
బంధించారు. తన్నగా తన్నగా మా అమ్మ అల్పాయుస్సు కాస్త
గుటుక్కుమంది.
మా అమ్మ ఒంటి మీద అంగుళం అంగుళం మేర వాతలే.
అన్ని వాతలు ఎలా భరించిందో గాని అది చూసిన ప్రతి
స్త్రీ మా అయ్యని పెట్టని శాపనార్థం లేదు
అయినా వాడిలో మార్పులేదు
అప్పుడు నాకు తెలిసింది ఒక్కటే మా అమ్మ
ఆ కిరాతకునితో ఏడడుగులు నడవటం
అదే ఆమె చేసిన పాపం అని
ఈ దృశ్యాలు నా కనుల ముందు కదులుతుంటే మా అయ్య
మీద కసి పెరుగుతుంది
నాతో మేకవన్నె పులిలా మాట్లాడుతుంటే
ఒల్లు జలధరిస్తుంది
మా అమ్మ నాకు జ్ఞాపకం వచ్చినపుడల్లా
నా మనసులో మెదిలేది ఒకటే అమ్మ
నీవు ఈ లోకం నుంచి నిష్క్రమించి
మంచి పనిచేశావు.లేకపోతే నీవు ఇంకా ఎన్ని హింసలు
అనుభవించేదానివో అది చూసి నా హృదయం ఎంతగా
రంపపు కోత అనుభవించేదో
కాని నీ ప్రేమను పూర్తిగా ఆస్వాదించ లేకపోయానే అనే
బాధ పురుగులా తొలుస్తుంది

**M Bala Raj**
RMY 54

# దేవుని దూత

దేవుని దూత దీనులమాత
లోకమాత విశ్వదూత
దిక్కులేని దీనజనులకు
దారిచూపే ధర్మదేవత
మరపురాని మదర్ థెరిస్సా
ప్రేమకవచం ధరించి, సేవాధర్మాన్ని పాటించి
పేదవారి ఆత్మలలో ఆనందాన్ని నింపి
మానవసేవ - దైవ సేవ అనే నినాదాన్ని పాటిస్తూ
యావజ్జీవితాన్ని పేదమానవాళి
సంక్షేమానికి అంకితం చేసింది మన మదర్
సర్వరోగులను ఆదరిస్తూ
నీడలేని నిరుపేదలకు ఆశ్రయాన్నిస్తూ
మానవ సేవనే మరణం వరకు కొనసాగిస్తూ
అనాథులను ఆర్తితో అక్కున చేర్చుకొనే అమృత
హృదయం మదర్‌ది
సేవలకు తల్లియై, శాంతికి దూతయై
దేశచరిత్ర గాథలా జనప్రియ హృదయాలను
దోచుకొని చిరునవ్వుతో ముగించింది
ఆమె జీవనయాత్ర
అమ్మ అస్తమయం
సమస్త జనులకు దుఃఖమయం



*Rajendra*
NET 13

# ఎన్నాళ్లోయ్, నేస్తం ?

ఎన్నాళ్లోయ్ నేస్తం మనకీ కష్టాలు
కడతేరవు మన బ్రతుకులు కాల్చేవరకు
గంజికి మొహంవాచి కన్నీళ్ళకేం కరువులేక
రెక్కాడితే డొక్కాడక అలసిపోయి అలమటించి
చావలేక బ్రతకలేక కొట్టుమిట్టాడే పేదోడి
బ్రతుకులో చెమటారేదెప్పుడో నేస్తం"
మహానీయుల మాటవిని ఆశతో బడికెళ్తే
నీకు సదువెందుకురా దొంగనాకొడుకా అని గేలిజేసి తన్నితరిమాడు
ఎండనక వాననక పగలనక రాత్రనక చెమటోడ్చి వెట్టి చేస్తే
ఓ పూటైనా గడవని కూలి నా మొహాన గొట్టాడు
రోగమొచ్చి మందడిగితే నీకుమందెందుకు సావరా జనాభా తగ్గుద్దన్నాడు
నూటికో కోటికో పేదోడొక్కడు గొప్పోడైతే అణగదొక్కి అణిచేసాడు
పూట గడవక బక్కచిక్కిన మా బతుకులు బాగుపడితే
ఏడుపెందుకోయ్ నేస్తం ఈ డబ్బున్న మా రాజుల లోకానికి
ఎన్నికలొచ్చెయంటే ఉవ్వెత్తున ఎగసిపడే హడావుడంతా మన
వాడలోనేనోయ్ నేస్తం
మా అమాయకులకు లేనిపోని ఆశల్చూపి మాయజేసి మభ్యపెట్టి
సారామత్తులోముంచి సైకంటూ తారిళ్లంటూ తొలుకుబోయి
కాల్పులో మా వోళ్లు దిక్కులేని చావుచస్తే నాలుగు మొసలికన్నీళ్లు గార్చి
ఓట్లు కాష్ చేసుకొని మహానాయకులై, కష్టాల్లో చెయ్యిజాస్తే
ఒరేవ్ బీదముండకివాడలో కంపెక్కువని రానని మొండిచెయ్యి సూపాడు
పదిసార్లొలొచ్చారే పేదోడికి పదిపైసలియ్యటానికి
పొద్దుననుంచి పొద్దు మోసేవరకు కావాల్సొచ్చే మీకీ పేదోడి రక్తం
ఆ పేదోడే చస్తే కాల్చడానికి ఎండుపుల్లలే కరువైన ఈ ధూర్తలోకంలో
బతుకుబండిని లాగలేని కష్టమొచ్చిందోయ్ నేస్తం, మనకెంత
కష్టమొచ్చిందోయ్

***MV Rajani Kanth***
**NML 44**

# 64 కళలు

కళలు అరవై నాలుగు అని అంటారు కదా అవేమిటో తెలుసా !

1. ఇతిహాసము
2. ఆగమము
3. కావ్యం
4. అలంకారం
5. నాటకం
6. గాయకత్వం
7. కవిత్వం
8. కామశాస్త్రం
9. దురోదరం
10. దేశ భాష లిపి జ్ఞానం
11. లిపి కర్మం
12. వాచకం
13. అవధానం
14. సర్వశాస్త్రం
15. శాకునం
16. సాముద్రికం
17. రత్నశాస్త్రం
18. రథాశ్వగజ కౌశలం
19. మల్లశాస్త్రం
20. సూద కర్మం
21. దోహదం
22. గంధవాదం
23. ధాతువాదం
24. ఖనివాదం
25. రసవాదం
26. జలవాదం
27. అగ్నిస్తంభం
28. ఖడ్గస్తంభం
29. జలస్తంభం
30. వాక్‌స్తంభం
31. వయస్తంభం
32. వశ్యం
33. ఆకర్షణం
34. మోహనం
35. విద్వేషణం
36. ఉచ్చాటనం
37. మారణం
38. కాలవంచనం
39. పరకాయ ప్రవేశం
40. పాదుకాసిద్ధి
41. ఐంద్రజాలికం
42. అంజనం
43. దృష్టి వంచనం
44. సర్వవంచనం
45. మణి యంత్రౌషదాదికసిద్ధి
46. చోరకర్మం
47. చిత్రక్రియ
48. లోహక్రియ
49. అశ్వక్రియ
50. మృత్క్రియ
51. దారుక్రియ
52. వేణుక్రియ
53. చర్మక్రియ
54. అంబరక్రియ
55. అదృశ్యకరణం
56. దూతీకరణం
57. వాణిజ్యం
58. పాశుపాలనం
59. కృషి
60. ఆసవకర్మం
61. ప్రాణిదూత్యత కౌశలం
62. వాక్సిద్ధి
63. చిత్రలేఖనం
64. సంగీతం

సేకరణ :

*M Sreekanth*

**DB 1**

# అంతరంగాలు

తెలియని వింత కెరటాలు
మన హృదయాంతరంగాలు
స్పందించేదుకు, కరిగించేందుకు, కదిలించేందుకు
వాటిని మించి ఇక వేరేవి ఎందుకు
చరిత్రం చదరంగాన్ని తిరగేస్తే
అంతా అంతరంగాల కదలికే
భాషించేది, దూషించేది శాసించేది, పాటించేది
అదే అంతులేని తరంగాల అంతరంగాలు

*G V S Sai Babu*
**AML 57**

# 'నా అమ్మ'

అమ్మా !
నీ పురిటినొప్పలప్పడు నేను పుట్టకుండా ఉంటే
బాగుండేది' అని అనుకున్నా ...
కానీ ... నీవు ఆ బాధను మర్చిపోయి,
నన్ను చూసి చిరునవ్వును చిందించినప్పడు ...
తెలిసింది
ఆ త్యాగానికి అర్థం.

నీ చనుబాలతో నా కడుపును నింపినపుడు
అపూర్వమైన నీ ప్రేమామృతం నా హృదయాన్ని చేరి,
"అమ్మ ... అమ్మా" అన్న నా గుండె చప్పళ్లను
స్వంతం చేసుకుంది, నా అమ్మ.

నా చిన్నతనం ఏడ్పులు, అపుడపుడూ ... నీ గుండెను
కొట్టుకోకుండా చేశాయి కదమ్మా ....
నాకు బాగా గుర్తుంది ..... ఆ రోజు ... చిన్న
దెబ్బతగిలినప్పడు
నన్ను నీ కౌగిలిలో చేర్చుకున్నావు ... అపుడు ... నీ
హృదయం
లోని ఆతృతను నే గమనించాలేమ్మా ..., ఎందుకమ్మా ..
ఈ చిన్ని జీవిపై నీకు అంత ప్రేమ ..
నీ ఋణం నేను ఎలా తీర్చుకోగలను.

అమ్మా !
నా కోసం, నా ఆకలి తీర్చడం కోసం ఏమీ
లెక్కచేయకుండా
గగనంలోని చందమామనే కిందకు తీసుకొచ్చావు.
అప్పడు తెలిసింది .. నా కోసం నీవు పడే ఆరాటం
'అమ్మా ... అమ్మా' అనే బోసిమాటల ముత్యాలు
నా నోటినుండి రాలినప్పడు .. నా అమ్మ ఆనందం కట్టలు
తెంచుకుంది
దురదృష్టవశాత్తూ నేను పెద్దవాడినయ్యాను.
చిన్నప్పడయితే ... నా ఆకలి నీ పాలతోనే తీరేది.
కానీ ఇపుడు సుతిమెత్తని అమ్మ చేతులు, నా ఆకలికోసం,
పలుగుతో కఠినమైన రాళ్లను కొడుతున్నప్పడు
నా కైతే నిజంగా చనిపోవాలనిపించింది
కానీ... నేను లేకపోతే .. నా అమ్మ ఆనందాన్ని ఎవరు
తీరుస్తారు...?
అందుకే నా ... అమ్మ కోసం బ్రతకాలని ఉంది ... బ్రతకాలని
ఉంది ....
నన్ను దీవించమ్మా ... కనీసం, ఇక మిగిలిన నా కొంచెం
జీవితాన్ని ... నీ కోసం అంకితం చేయనీయమ్మా ...

***V Vara Prasad***
**DB 32**

# "స్వేచ్ఛ"

నింగి వంకకి ఎగిసే
పావురాన్ని చూసి కూడా
మదిలో తలవకూడదట "స్వేఛ్ఛ" పొందాలని !
ఒడ్డు చేరే సముద్రపు అలను చూసికూడా
ఊహించకూడదట "స్వేఛ్ఛ" తీరాన్ని చేరాలని !
చల్లని గాలిని తాకి కూడా
ఆశించకూడదట ఆశల పల్లకి ఎక్కాలని !
"నా మదిలో మెదిలే ఆశకు లేదు అవధి
ఏది చేయాలనుకున్నా కాలం నాకు విరోధి" !



***YNVS Kiran Kumar***
**DO 56**

దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయడు.

## పిలిచిన పలుకవా ?

పగటికాంతిని నింపెను నిండువెన్నెల
ఈ రేయి ఆశలురేపే ఉద్యాన వనలీల
తారల తళుకు పుష్పములేల దోచెనో
అని ముద్దాడ తలచితి మహదానందముతో
సుగంధ పరిమళాలు నా ముంగిట విడిచి
ఆడుకొనుచుండెనా పవనుడు మైమరచి
దాపున కంటిని దవళవర్ణ రూపమొకటి
చూడతలచి సరోవరము దరికి జారుకుంటి
చూచుచుండ గోచరమగుచుండెనది జవ్వనివోలె
చేరుకుంటినద్దరికి క్షణకాలం కాకమునుపె
చంద్రబింబము శోభితమగుచుండెనే ఆ రూపమున
హిమబిందువులు నిదురించెనేమో తన దేహమున
వసంతపు గాలుల సందడి మేను తాకగా
చెమ్మగిల్లిన కనులతో తేరిపారగా
పిలిచెను రారమ్మని ఆమోముపై చిరునవ్వు
ఎదలో అడిగితి ; "అప్సర కన్నెనా నీవు" ?
"బాలా నీవెవరని" అడిగితి వెనుదిరుగక
ప్రశ్నార్థకమైనది మారని ఆ ముఖ కవళిక
బెదిరిన హృదయంతో తాకితినామె హస్తము
ఆ క్షణమున కలిగెను నా మైమరపుకు బహుబిడియము
ఆహా ! ఏమీ ఈ చిత్రము ?!
మానవుడు సృజించిన ప్రతిమయా ఆ జీవము !!



**J Sundar**
**NEP 11**

## గుడ్‌బై

ప్రేమ ! నీ వెంత వగలాడివే
వసంతంలా వస్తావు. ఆశలను చిగురింపచేస్తావు
గ్రీష్మంలా వస్తావు గుండెల్ని మండిస్తావు
జల్లులా వస్తావు వెల్లువై పోతావు
హేమంతంలా వస్తావు ధీమంతంగా వెళ్ళిపోతావు
శిశిరంలా వస్తావు చింతలే మిగిలిస్తావు
కలలా వస్తావు కార్చిచ్చు మిగిలిస్తావు
ప్రళయంగా వస్తావు. ప్రాణాలు తీస్తావు
రాగాల్ని పలికిస్తావు త్యాగాన్ని కోరతావు
అమృతాన్ని అందిస్తావు అగాధంలో తోస్తావు
అంతర్యాలు కలుపుతావు అంతరాలు చూపుతావు
అమరం మన ప్రేమంటావు సమరానికి సిద్ధమౌతావు
తీయని బాధని రుచి చూపించి ఆశలనే మిగిలిస్తావు
అందుకే ప్రేమా ............ ఓ ప్రేమా నీకో నమస్కారం

**P Vanisree**
**MAT 13**



## కాలేజి - టీనేజి

కాలేజి ఆగష్టు నుండి
కాని, వెళతాడు అక్టోబరు నుండి
బయలుదేరుతాడు కాలేజికని, ఇంటివద్ద
కాని హాజరవుతాడు సినిమా హాలు గేటు వద్ద
ఇక క్లాసుకి వచ్చేదెన్నడో లెక్చరు వినేదెప్పుడో
బోర్డుపై లెక్చరరు చేస్తారు లెక్కలు,
కాని వీడు చూస్తాడు దిక్కులు
అదిచూసి లెక్చరరు మోగిస్తారు ప్రశ్నల మోత
జవాబు చెప్పలేక పడుతుంది వీడి నోటికి మూత
పెంచుకుంటాడు సినిమాలపై మోజు
పట్టిస్తాడు పుస్తకాలపై బూజు
చూసుకుంటూ దువ్వుతాడు శ్రద్ధగా క్రాపు
కాని గీస్తాడు అశ్రద్ధ గ్రాపు
చేస్తాడు మార్చిలో నైటౌటు
కాని పరీక్షల్లో వీడి పనౌటు
క్లాసులో ఉండడు ఎన్నడు ఈ మెంబరు
న్యూస్ పేపర్లో ఉండదు వీడి నెంబరు.

*T J Sukumar*
NGH 3



## ప్రేమ

సంతోష పరిష్వంగం నా స్థితి
హృదయం కుంపటిపై నిప్పరవ్వ రగిలింది
చంచల హృదయుడనై సంచరించాను
మత్తులోపడి చదువును మాయం చేసుకున్నాను
పాఠాలతో గుణపాఠాలు నేర్చవలసిన మనసు
పారదర్శక పదార్థంలా తయారైంది
సోదరా ! పడకు ప్రేమ మత్తులో
పడ్డావో జీవితం గమ్మత్తుగా ముగుస్తుంది
గతం గుర్తుకురాదు వర్తమానం తెలియదు
భవిష్యత్తు గగన కుసుమం, బాధ్యతలు ఎరుగవు.
నిజం తెలుసుకో తమ్ముడు.
నిన్ను నువ్వే నియంత్రించుకో

*D Ratna Kumar*
AEH 9

## భావాత్మకం

ఆకాశ గంగా తరంగాలకంటే స్వచ్ఛమైనది ప్రేమభావం
కులమత వర్గవర్గాల కంటే విశాలమైనది ప్రేమతత్వం
ప్రేమికుల అనురాగపు వడిజడి కంటే భిన్నమైనది ప్రేమకర్త్వం
పండిత పామర నిర్వచనాలను మించి పరవశించేది ప్రేమపాశం
మంచిచెడ్డల మర్మాన్ని మనకందించే
మహత్తరమైనది ప్రేమవ్యవహారం

*D Ratna Kumar*
AEH 9

# నేటి భారతం

ప్రతిరోజు వస్తుంది పేపర్
దానినిండా స్కాముల మేటర్
ఎప్పుడో పోయింది మన పరువు
విదేశీ సంస్కృతిని తెచ్చుకున్నప్పుడు అరువు
ఆంధ్రాలో ఎప్పుడు చూసినా అంధకారం
తెచ్చేనా కొత్త వెలుగు ఈ శ్రమదానం
దోచుకోవడం రాజకీయ నాయకుల జన్మహక్కు

పాకిస్తానీ అరాచకాల నుండి కాశ్మీరం
అయ్యేనా ఎప్పటికైనా విముక్తం
గుర్తుకొచ్చేనా మహాత్ముని పిలుపు
తిరిగేనా ఈ దేశ భవిష్యత్తు మలుపు
ఎప్పటికి ఆగుతుంది ఈ కులమత సమరం
ఇంకెప్పుడు తగ్గుతుంది ఈ మతమౌఢ్యరణం
తప్పుడు దార్లుపడుతున్న ఈ యువత
కలిగించు కుంటుందా జ్ఞానోదయం
తగ్గిపోయింది స్వదేశీ వస్తువులపై మోజు
పెరిగింది విదేశీ తయారీలపై క్రేజు
లేనివాడికి వెళ్లవు నోట్లోకి ఐదువేళ్లు
ఉన్నవాడు తిప్పకోడు నోట్ల కట్టపై నుంచి కళ్లు
మరేది లేదు భారత న్యాయవ్యవస్థకు సాటి
సంవత్సరాల తాత్సారానికి దానికదే మేటి
మూడురాష్ట్రాల కళ్లుకప్పి తిరుగు దొంగ వీరప్పన్
వాడ్ని తప్పించిన ప్రతివాడొక చోరప్పన్
దివాలాకు దగ్గరలో ఆంధ్రా ఆర్థిక పరిస్థితి
ఎవరు తీరుస్తారు మన రాష్ట్ర దుస్థితి

రోజురోజుకీ పెరుగుతున్న విదేశీ అప్పులు
ఎప్పటికీ తప్పదు దేశానికి ఈ తిప్పలు
దిక్కు తెలియని ప్రభుత్వ పయనం
అవతుందా లేదా దాని జబ్బునయం
పచ్చని పల్లెలపై నగర సంస్కృతి నీడ
ఎప్పుడు విరగడయ్యే మనకీ పీడ
ఎటు చూసినా ఏదో ఒక రకం కాలుష్యం
కానీ అవుతోంది నివారణ చర్యలు ఆలస్యం
అన్నపూర్ణ మన ఆంధ్రదేశం ఒకప్పుడు
దిక్కుతోచని దీనదేశం ఇప్పుడు
స్వాతంత్ర్యం వచ్చి యాభైఏళ్ళు దాటాయి.
శోకవాహినులు భరతమాత కన్నీళ్ళు
దేశదుస్థితికి విలపిస్తున్న భరతమాత
ఏ రోజు మారుతుందో మరి ఆమె తలరాత
అడుగడుగునా అవుతోంది యువశక్తి నిర్వీర్యం
వస్తుందావారికి దాన్ని ఉపయోగించే మన స్థైర్యం
నేటియువతపై కోరలు చాస్తోంది నిరుద్యోగం
ఉందా లేదా ఈ దారుణ సమస్యకు పరిష్కారం

*M V Suresh Reddy*
DML 42

# పొదుపు

తనకంటే గొప్ప పిసినారి అయిన ధనవంతుడు రంగయ్యను కలిసి పొదుపు చేయుటలో కొన్ని మెలకువలు, జాగ్రత్తలు, పొదుపువలన ప్రయోజనాలు అడిగి తెలుసుకుందామని పొరుగూరు బయలుదేరాడు సూరయ్య.

సాయంత్రము దీపాలవేళ అయ్యింది. సూరయ్య వెళ్లేసరికి రంగయ్య తనకున్న పూరిపాక అరుగుమీద నూనెదీపపు కాంతిలో వడ్డీలెక్కలు చూచుకుంటూ కూర్చొని ఉన్నాడు. అతని చేతిలో విసనకర్ర కదలకుండా స్థిరంగా ఉంది. తలను మాత్రము అటూ ఇటూ త్రిప్పుతూ ఉన్నాడు. సూరయ్య రంగయ్యను పరిచయం చేసుకొని తను వచ్చినపని చెప్పి వినయంగా నమస్కరించాడు. రంగయ్య వడ్డీల పద్దుల పుస్తకాన్ని, విసనకర్రను జాగ్రత్తగా ప్రక్కనబెట్టి సూరయ్యను అరుగమీద కూర్చోమని చెప్పి నూనె దీపము ఆర్పివేశాడు.

'ఇదేమిటండీ దీపం ఆర్పివేశారు?' అన్నాడు సూరయ్య ఆశ్చర్యంగా.

నేను నోటితో చెప్పేది నీవు చెవులతో వింటావు. మధ్యలో దీపము ఎందుకు నూనె ఖర్చు. ఆ నూనెతో మరొకరోజు దీపం వెలిగించుకోవచ్చు. అలాగే పొదుపులో రకాలు ఉన్నాయి. నేను విసనకర్రతో విసురుకోను. అది నలిగిపోతుందని దాన్ని స్థిరంగా పట్టుకొని తలను మాత్రం అటూ ఇటూ త్రిప్పుతాను. దీనివలన విసనకర్ర తరతరాలుగా చెక్కుచెదరదు. ఇక పొద్దుపోయింది. నీవు వెళ్ళిరా అంటూ దీపము వెలిగింపబోయాడు రంగయ్య.

సూరయ్య కంగారుగా 'ఆగండి దీపం వెలిగించవద్దు' అంటూ లేచి నిలబడ్డాడు.

'ఏమైంది' అని అయోమయంగా అడిగాడు రంగయ్య దీపము వెలిగించడం ఆపి.

'ఇందాక మీరు దీపము ఆర్పినప్పుడు పంచవిప్పి మడతపెట్టి చేత్తో పట్టుకుని కూర్చున్నాను. మట్టి అరుగుమీద మాసిపోతుందని. చీకట్లో మీరుచెప్పేది నేను వినడము కోసము మధ్యన ఇస్త్రీ పంచనలగడం దేనికిని' అంటూ స్వగతంగా 'దీని దుంపతెగ మూడు సంవత్సరములు అయ్యింది దీని ఉతికి ఇస్త్రీ చేసి, ఇంకా నలగలేదు, అని పైకే అన్నాడు పంచె మడత జాగ్రత్తగా విప్ప పట్టుకుంటూ.

రంగయ్య అమాంతము సూరయ్య కాళ్లమీద పడి మహాప్రభో మీరే నాకన్నా గొప్ప పొదుపరులు. నేనే మీనుండి చాలా నేర్చుకోవాలి మీరే నా గురువు అన్నాడు.

*K V Saradi* B Com
C/o Controller of Exams



# చెడుచూడకు

నీ కన్నులు కుడికి గాని ఎడమకుగాని తిప్పక సూటిగా చూడు

ఎవ్వరైనా దీపము వెలిగించి చాటుగా గానీ, కొంచెము క్రిందనైనను పెట్టడు, లోపలికి వచ్చేవారికి వెలుగు కనబడుటకు దీపస్తంభము మీదనే పెట్టును. నీ దేహమునకు కన్నే దీపము. కాబట్టి అది చెడినదైతే నీ దేహమును చీకటిమయమై ఉండును. కాబట్టి నీలోనుండి వెలుగు చీకటిమయమై ఉండకూడదు. నీ దేహమంతయు వెలుగు మయమైతే దీపము తన కాంతివలన నీకు వెలుగిచ్చునప్పుడు ఏలాగుండునో ఆలాగే దేహమంతయు వెలుగు మయమై ఉండునని ప్రభువు చెప్పెను. (బైబిల్)

ఒకడు దేవుడు నాకు కళ్లు ఇచ్చారు. వాటితో నేను ఏమైన చూస్తాను అనుకుంటాడు. చాలా తేలికగా భావిస్తాడు. ప్రతి దానిని పరిశీలించి చూస్తాడు. ముఖ్యంగా యవన దశలో మనిషి మొదట చూస్తాడు. తర్వాత తలపోస్తాడు, దానిని మనసులో స్థిరపరచుకుంటాడు. తరువాత హృదయములో జీర్ణించుకుపోతుంది. తర్వాత నరనరాలలో ఎక్కుతుంది. అరికాలు మొదలుకొని నడినెత్తి వరకు ఆ భావము వ్యాపించి చివరకు నాశనం చేస్తుంది.

కొన్ని వందలయేండ్ల క్రితము జరిగిన సంఘటన : ఒక రాజు కుమారుడు మంచి వయసులో ఉన్నాడు. అందమైన తన చెల్లిని చూశాడు (సవతి తల్లి కుమార్తె) ఆమెను ఎంగిలి చెయ్యాలనుకున్నాడు. మనసులోకి, హృదయంలోనికి జీర్ణించుకుని పోయేలా ఆలోచన చేశాడు. ఆమెను పొందలేక చిక్కిశల్యమై పోయాడు. చివరకు చెడు స్నేహితుని పన్నాగము ద్వారా ఆమెను పొందాడు. తరువాత ఆమె అన్న చేత చంపబడినాడు. కుంటుంబములో తండ్రిబిడ్డల మధ్య యుద్ధాలు రేగి కుటుంబము నాశనము అయినది.

అందుకే ఓ మనిషి ! చెడు చూడకు, చూసినా దానిని నీ హృదయంలోనికి చొరనివ్వకు. అది చొరబడినప్పడు నీ దేశాన్ని, నీ చదువునీ, నీ కుటుంబాన్ని, చివరకు నిన్ను పతనము చేస్తుంది.

ఇంటి వెలుగు దీపము. అది ఇంటి అంతటికి వెలుగునిస్తుంది. నీ దేహమునకు వెలుగు 'కన్ను' నీ కన్ను మంచిదైతే నీ దేహమంత వెలుగుతూ ఉంటుంది.

కొన్నివందల ఏళ్ల క్రితము దేవుడైన క్రీస్తు మానవుడిగా ఈ లోకానికి వచ్చి చెడును, చెడుచూపును జయించి జయమిచ్చారు. మానవునికి మించిన శక్తి దేవునికి ఉంది. కొందరు వ్యక్తులు దీనిని నమ్మిజయించారు. ఉదా : ఆగస్టీన్, ఫ్రాన్సిస్, సాధూ సుందర్ సింగ్ మన ముందున్న కొందరు ఫాదర్స్ ఇంకా ఎందరో !

***K Christudas***

**Dept of Botany**



# స్వార్థ త్యాగము

అది ఒక అందమైన నగరం. అది ఫ్రాన్స్ దేశం దక్షిణ భాగంలో ఉండేది. దాని పేరు "మార్సెల్స్

ఈ నగరం అందమైన తోటలకు ప్రసిద్ధి. పూర్వం ఈ నగరానికి నీటి వసతిలేదు. కాని నేడు ఈ నగరానికి నీరు పుష్కలంగా లభిస్తుంది. ఈ నగరానికి కావలసిన నీరు 97 మైళ్ల దూరములో ఉన్న "డ్యూరెన్స్" అనే నది నుంచి త్రవ్విన కాలువ ద్వారా నీటి వసతి కల్పించబడింది.

1837-1848 మధ్యకాలంలో ఈ కాలువ త్రవ్వబడింది. ఈ కాలువ నిర్మించక పూర్వము మార్సెల్స్ పట్టణమంతా నీరు లేక ఎండిన బీడు భూమిలా ఉండేది. కనీసం త్రాగడానికి సరిపడినంత నీరు కూడా లభించేది కాదు.

ఈ ఊరిలో 'గైనన్' అనే వ్యక్తి నివసించేవాడు. అతడు చాలా పొదుపరి. ఎంత పొదుపరి అంటే చూడటానికి కూడా పిసినారిలా ఉంటాడు తనకు వచ్చిన ఆదాయంలో తన జీవనానికి సరిపడ ఉంచుకొని మిగిలిన సొమ్మునంత బ్యాంకులో దాచేవాడు. కావున ఈ ఊరి ప్రజలు అందరు అతన్ని అసహ్యించుకొనేవారు. మరియు దూషించేవారు. అయినను అతడు వారి మాటలు లెక్క చేయక తన కర్తవ్యాన్ని (పొదుపుచేయటం) కొనసాగించాడు. చివరకు తాను మరణించబోయేముందు ఆఊరి ప్రజలతో తాను కూడబెట్టిన డబ్బుచే (2,00,000 డాలర్లు) వారి గ్రామానికి నీటి నదుపాయం కల్పించమని కోరినాడు. (అతడు ఒంటరివాడు) అతడు చేసిన త్యాగం వలన నేడు ఆ నగరానికి నీరు సమృద్ధిగా లభిస్తుంది.

**నీతి : "మనిషి బ్రతికి ఉండగానే మీ సానుభూతిని తెలియజేయండి"**

సేకరణ : ***T Joannes Reddy***
**DET 10**



# అంతా ఉచితం (హాస్యకథ)

వెనకటికి ఒక పెద్దాయన ఆఫ్ఘనిస్తాన్ నగరమైన కాబూల్ నుండి భారతదేశానికి వచ్చాడు. కాని హిందుస్థానీ (భారతదేశ భాష) భాష అతనికి రాదు. పర్యటన కొద్దిగా కష్టంగానే ఉంది. ఒకరోజు నగరం వీధిలో నడుస్తుండగా మిఠాయిల దుకాణం కనిపించినది. రకరకాల మిఠాయిలు అందంగా అమర్చబడి ఉన్నాయి. పైగా వాసనలు దుకాణానికి లాక్కుపోయాయి. దుకాణానికి దగ్గరగా పోయి అతను ఒక రకం మిఠాయిని వేలితో చూపించాడు. దుకాణుదారుడు ఖాజా అన్నాడు. ఖాజా అనేది ఒక రకమైన మిఠాయి. ఖాజా అంటే కాబూల్ భాషలో తీసేయ్ అని అర్థం. దుకాణదారుడు తీసేసేయ్‌మంటున్నాడు కదా అని గుప్పెడు ఖాజాలను అందుకొని హాయిగా ఆరగించడం మెదలుపెట్టాడు. దుకాణదారుడికి సుర్రున కోపం ముంచుకొచ్చింది. అయినా పరదేశీయుడిలా ఉన్నాడనుకొని డబ్బులు కట్టమని మర్యాదగా విన్న వించుకున్నాడు. ఆ ముక్క ఆ కాబూల్ వాడికి అర్థం కాలేదు. నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు. దుకాణదారుడికి అరికాలిమంట నెత్తికెక్కింది. అటుగా వెళ్తున్న పోలీసును పిలిచి పిర్యాదు చేశాడు. పోలీసు కాబూల్ వాడిని పై అధికారి దగ్గరకు తీసుకుపోయి మిఠాయిల దొంగగా ముద్రవేసి దోషిగా నిలబెట్టాడు. ఆ రోజులలో దొంగలకు గాడిద ఊరేగింపు శిక్షగా విధించేవారు. అధికారి అతడికి ఆ శిక్షే విధించాడు. కాబూల్ వాడికి నున్నగా గుండు గీయించి, గడ్డం గొరిగించి సున్నం వేయించి గాడిదపై కూర్చోబెట్టి తప్పెట్లతో తాళాలతో ఊరేగింపు చేశారు. ఆ రోజుల్లో అది కఠిన శిక్షగా భావించేవారు. కాని, ఆ కాబూల్ వాడికి అది అంతా చోద్యంగా ఉంది. ఆఫ్ఘనిస్తాన్ శిక్షలతో పోలిస్తే ఇది శిక్షలాగే లేదు. గుంపులు గుంపులుగా తనను చూడటానికి వస్తున్న మనుషులను, వారి నవ్వులను కేరింతలను చూసి వారంతా తనను అభినందిస్తున్నారనుకొని అతడు కూడా సరదాగా నవ్వుతూ చేతులు ఊపాడు.

భారతదేశ పర్యటన ముగించుకొని ఆయన తిరిగి స్వదేశం వెళ్ళిపోయాడు. అక్కడి మిత్రులంతా "భారతదేశం ఎలాగుంది" ? అని ఎంతో ఉత్సాహంతో, ఉత్సుకతతో ప్రశ్నించారు. అందుకు అతను ఈ విధంగా సమాధానం చెప్పాడు. భారతదేశం చాలా అందమైన దేశం. అక్కడి ప్రజలు ఎంతో సహృదయులు సరదా మనుషులు, వేడుకలు వినోదాలు వారి నిత్యకృత్యాలు, గొప్ప సంస్కృతీ సంప్రదాయాలు గల దేశం. సంగీతం వారి జీవితంలో ఒక అంతర్భాగం, ఆ దేశం గురించి ఎంత చెప్పినా తక్కువే ! అక్కడ అంతా ఉచితం, మిఠాయిలకు గాని, గడ్డం తీయడానికి, స్నానానికి గాని దేనికి ఒక్కపైసా అడగరు అంతా ఉచితం !



సేకరణ : ***A Charles Frances***
**TA 7**

# మనసు

మనసును స్వాధీనం చేసుకోక దాని మార్గాన దానిని వదిలివేస్తే మనం జీవితంలో ఎన్నో ఓటమిలను చవిచూడాల్సి ఉంటుంది. మనస్సు అతి చంచలమైనది. అది మనల్ని కత్తిమీద సాము చేయిస్తూ ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు త్రాగిస్తుంది. దాని గమనానికి హద్దులుండవు. కట్టుబాట్లు ఉండవు. గాలికంటే వేగంగా పరిగెడుతుంది. గాలిని పట్టడం ఎంత కష్టమో మనోవేగాన్ని కట్టుదిట్టం చేయడం కూడ అంతేకష్టం. అందుకే చంచలమైన మనసును స్వాధీనంలో ఉంచుకోవడానికి నిరంతరం సాధన ఉండాలి. మనసు స్వాధీనమైతే చాలు మంత్రతంత్రాలతో పనిలేదు. ఆ మనసే స్వాధీనం కానప్పుడు మంత్రతంత్రాలు కానీ, పూజాపునస్కారాలు కానీ వ్యర్థమని అంటాడు త్యాగయ్య.

మనసు అదుపులో ఉంచుకున్నవాడే ప్రపంచాన్ని తన గుప్పిట బంధించగలడని అంటారు. అందువల్ల మొట్టమొదట మన మనసును ఉద్రేకాలకు తావివ్వకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిలపడానికి తగిన ప్రయత్నం చేయాలి. మనసును జయించాలంటే ముందు మన కోరికలను అదుపులో పెట్టుకోవాలి. కోరిక ఒక కోతిలాంటిది. మనల్ని ఆడిస్తుంది, పాడిస్తుంది, ఏడిపిస్తుంది. అందరు చూసి జాలిపడేలా చేస్తుంది. మన మనసు మనలను ఎక్కడికి లాక్కుపోతుంటే మనం అక్కడికే చేరుతాం. ఉన్నతశిఖారాలను ఎక్కించినా అదఃపాతాళానికి దిగత్రొక్కినా దానికి మనసే కారణం. అందువల్ల మనసును మన ఆధీనంలో పెట్టుకుంటే సరైన మార్గంలో సరైన దిశలో మన జీవితాన్ని నడిపించుకోవచ్చు. వీణమీద, తీగలు వదులుగా ఉంటే వైణికుడు వాటిని బిగిస్తాడు. సక్రమంగా సరిగమలు పలికిస్తాడు. వివిధ వృత్తుల వారు తమ పని ముట్లను అతి జాగ్రత్తగా సరిచేసుకుంటూ కాపాడుకుంటారు. అలాగే మనసు అనే మన సాధనాన్ని మనమే సరిచేసుకోకపోతే మన జీవితం సాఫీగా ముందుకు సాగదు.

"మానవుని స్వభావం మనసును అనుసరించి ఉంటుంది" ? అంటారు వేమన. మనం చేసే ప్రతి పని వెనుక కనిపించే బలమైన సాధనం మన మనసే. మంచిచేసినా, చెడుచేసినా మనసే కారణం. మనసుకు నచ్చితే కష్టసాధనమైనపనైనా చేస్తాం. నచ్చకపోతే ఎంత సులభమైన చెయ్యం. అందుకే అంటారు "మనసుంటే మార్గముంటుంది'' అని మనసుని స్వాధీనంలో పెట్టుకోవడానికి ఒక చిట్కా ఉంది. మరి ఎక్కువగా ఒక విషయంపై కోరిక ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నిమిషాలు పాటు కళ్ళు మూసుకొని మనం కోరుకున్న దానికి వ్యతిరేకంగా ఆలోచించడం. సహజంగా మనం అభిలాషిస్తున్న దానికి సంబంధించి మంచిచెడుల తారతమ్యం మనకు అవగతమవుతుంది. ఏది సమంజసమో ఏదికాదో అర్థమవుతుంది. అప్పుడు మన మనసుకు మనమే పగ్గం వేసుకోగలం. గుర్రాన్ని సాఫీగా పరుగెత్తించాలంటే దాని కళ్లకు గంతలు కట్టాలి. అప్పుడు అది మనం ఇచ్చే ఆజ్ఞలకు లోబడి ఎటు పరుగెత్తమంటే అటు పరుగెడుతుంది. కళ్లకు గంతలులేని గుర్రం ఎటువైపు పడితే అటువైపు గమ్యం లేకుండా పరుగులు తీస్తుంది. మనసునూ అంతే. ఈ చిన్నవాస్తవాన్ని గమనించగలిగితే మనసును మన అదుపులో పెట్టుకోవడం అందరికి సాధ్యం.



***M Antony***
**No 32**

# ప్రేమకు నిర్వచనం ఉందా ?

ఎర్రనికాంతులు విరజిమ్ముతూ సూర్యుడు అపుడే నిద్రనుండి మేల్కొన్నాడు. ఆ కాంతులకి మిలమిల మెరిసిపోతూ గలగలా పారుతున్నాయి సెలయేటి నీరు. అంతవరకూ సేదతీర్చుకొన్న పక్షుల రాగాలలో చలచల్లని గాలులతో ఆహ్లాదకరంగా ఉంది ఆ లోయలోని వాతావరణం. ఎక్కడినుంచో చర్చి గంటల చప్పళ్ళు లయబద్ధంగా గాలిలో కలిసిపోయి మనసును మహోన్నతుని వైపు మరలునట్లు చేస్తున్నాయి. ఎంతటి వైరాగ్య జీవియైనా నున్నటి రాళ్ళమధ్య చల్లగా పారే ఆ సెలయేటి నీటిలో స్నానమాడకుండా ఉండడు. ఆ చల్లని గాలిని అనుభవించక మానడు. పక్షుల తియ్యటి పాటలకు ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడవకపోడు.

ఆ రోజు ఏదో వైవిధ్యం. ఆ ప్రాంతమంతా కొత్తగా కనిపిస్తున్నది. సెలయేటి అలజడిలో కొత మార్పు గోచరిస్తోంది. పక్షుల రాగాలలోనూ వైవిధ్యం. చల్లగా వీచే గాలులు స్తంభించి పోయినట్లుగా ఉన్నాయి. ఆకాశమంతా మబ్బు పట్టి సూర్యకిరణాలు వాటి మధ్యగుండా ప్రసరిస్తున్నాయి. ఆ ప్రాంతమంతా ఏదో అసహజత్వాన్ని వ్యక్తం చేస్తోంది. కాని వారికేం తెలియనట్లు యదావిధిగా ఆ దగ్గరి గూడెపు పడుచులు నీటికొరకై సెలయేటి దగ్గరకు వచ్చారు. "ఏటో మన రుక్మిణమ్మ ఎప్పడూ ఏదో ఆలోసిత్తా ఉంటాది. ఆ నవ్వుమొకం సూసి ఎన్నాళైందో, పట్నం సదువుల నుండి వచ్చినప్పటి నుంచి అసలు మనతో మాటల్లేవు. గూడెంలో మనందరి రోగాలు తక్కువసేత్తానికి దొర పట్నం పంపించి ఒయిద్యం నేర్పిత్తే అక్కడ ఉద్యోగం వద్దని ఇక్కడికే ఇచ్చేసింది. ఇంతకీ నీ బాదేటే ఉద్యోగం సెయ్యాలనీ ఉందా ?" అనే సుబ్బమ్మ ప్రశ్నకు "లేదు" అంది రుక్మిణి, మబ్బు మధ్యలో ప్రసరిస్తున్న సూర్యకిరణాలను చూస్తూ "మరే ఏమైనా బాధలుంటే మా బోటివాళ్లతో సెప్పకొంటే మనసు కాస్త హాయిగా ఉంటాది" ఏమీ పలుకలేదు రుక్మిణి. ప్రతి ప్రశ్నకు ఆమె మౌనమే సమాధానమిస్తోంది. మొన్నటి వరకు కలలతో ఉర్రూతలూగిన ఆమె హృదయం నేడు చేదు అనుభవాలవాసమైంది. ఆ అనుభవాలతో ప్రకృతి కూడా చేయిగలిపి ఆమెను అనుక్షణము పీడిస్తున్నది. ఆమె కలలకు సయ్యంటు వంతుపలికిన ఆ సెలయేటి నీటి సవ్వడి నేడు ఆమె మనసును ఛేదించే సాగర అలల అలజడిగా మారింది. వారికి ఆమె స్థితి ఏ మాత్రం అర్థం కావడంలేదు. యధావిధిగా కుండలతో నీటిని తీసుకొంటున్నారు. ఇంతలో సుబ్బమ్మ భయంతో కేకలేసింది, "రుక్మిణీ" ! ఇక్కడ ఎవరో సచ్చిపోయారే !" అందరూ అటువైపు పరుగెత్తారు. నీటిలో వెల్లకిలా పడియున్న ఒక వ్యక్తి దేహం, అతనిచుట్టూ ఉన్న నీటికి చలనము లేదు. శబ్దమూ లేదు. రుక్మిణి అతని ముఖంవైపు తీక్షణంగా చూసింది. అంతే. అగ్నిపర్వతంలా ఆమె గుండెలు బ్రద్దలయ్యాయి. తన భగ్న హృదయానికి కారకుడు హృదమనే కోవెలలో దైవంగా పూజించినసూ, తన పూజను తిరస్కరించి ఆ కోవెలనే కూల్చిన కఠినాత్ముడు. మూగవోయి ఉన్న ఆమె నెమ్మదిగా "వాసు" అంటూ నిశ్చేష్టురాలైపోయింది. ఎవరికీ ఏమీ అర్థం కాలేదు. "రుక్మిణీ!" అనే వారి పిలుపుకు ఉలిక్కిపడింది. వెంటనే అతని వద్దకు వెళ్ళి వణుకుతున్న తన చేతితో అతని చేయిపట్టి నాడీ చూసింది. చాలా నెమ్మదిగా కొట్టుకుంటోంది. ఆమె మనసు కుదుటపడింది. దేవునికి కృతజ్ఞతలు చెల్లించుకుంది.



పనులు ముగించుకొని అపుడే ఇంటికి వచ్చాడు రుక్మిణి తండ్రి, ఆ గూడెపుదొర "ఈడెవడమ్మా! స్పృహకోల్పోయి ఉన్న వ్యక్తిని చూచి ఆశ్చర్యంగా అడిగాడు దొర. "రుక్మిణి సెప్పేదే, అతనే వాసు. సెలయేట్లో చలనం లేకుండా మాకు కనబడ్డాడు" "అడా! నా బిడ్డని బాధపెట్టినోన్ని నా ఇంట్లో కోలుకోనివ్వను. వాన్ని ఆ సెలయేట్లో పడేయాలి" పళ్లు కొరుకుతూ వాసును సమీపించాడు దొర. "అతన్నేమీ చెయ్యొద్దు నాన్నా. ఏమీ చెయ్యొద్దు. నా మీద నీకు ప్రేముంటే అతనికి స్పృహ వచ్చేటట్టు చూడు నాన్నా", అంటూ కన్నీళ్ళు పెట్టింది రుక్మిణి. కన్నకూతురు కంటతడి చూడలేక అతని కోసం ఏవో చెట్లఆకులు తీసుకురావడానికి వెళ్ళాడు దొర.

వాసు ముఖం వైపు చూస్తే గతం లోని జ్ఞాపకాలు వరుసగా కళ్లముందు మెదిలాయి రుక్మిణికి. రెండు సంవత్సరాలక్రితం తాను ఎమ్.బి.బి.యస్ చదివే రోజుల్లో ఒక రోజు వార్షికోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అందరినీ అలరించిన అంశం, ఒక విద్యార్థి సంగీత మధురిమలలో ఆనందంతో పరవశించిపోయింది రెండవ వరుసలో కూర్చునియున్నది రుక్మిణి. హృదయసాగరంలో ఒక నూతన కెరటం నిదురలేచి ఉవ్వెత్తున ఎగిరిపడింది. ఇన్నాళ్లు ఎరగని ఒక కొత్త అనుభూతి.

ఆ రోజు రాత్రి ఆమెకు నిదురలేదు. హృదయాంతరాలనుండి అతని కమ్మని రాగం వినబడుతూనే ఉంది. తనలో మార్పేమిటో ఆమెకే తెలీదు. మరుసటిరోజు అతనికి అభినందనలు తెలపాలని అనుకొంది.

వాసు బాగా పాడగలిగినా, చదువగలిగినా ; సంస్కారం మాత్రం లేనివాడు. చెడు స్నేహాలతో లక్ష్యంలేని జీవితం అతనిది. మంచికళ ఉన్నా అతని గమ్యం లేని జీవితాన్ని చూచి జాలిపడింది రుక్మిణి. సన్మార్గంలో నడవడానికి అతనికి తగిన చేయూతనివ్వాలని, అతను గొప్ప కళాకారుడు అయ్యేవిధంగా చేయాలని ఆమె తపనపడింది. అభినందనలతో రుక్మిణి అతనితో పరిచయం ఏర్పరచుకుంది. అతనంటే చెప్పలేనంత మక్కువ ఏర్పడింది. దినదినం అతని ఊహలతోనే ఆమె హృదయం నిండిపోయింది. అతనితో మాట్లాడినపుడల్లా అతని దురుద్దేశాలను మార్చాలని ప్రయత్నించేది. ఒక్కోసారి ఘర్షణలు తప్పేవి కావు. అతనికి ఇతరుల నుండి వచ్చే ఆపదలలో, కష్టాలలో అతనికి చేరువగా ఉండి ఊరట కలిగించేది. అతని వద్దనుండి ప్రేమ కనబడకపోయినా అతనినే నమ్మింది. “ఎంతైనా వాడు నావాడు జీవితాంతం అతనికి తోడుగా ఉంటాను అతని గుండెల్లో తలదాచుకుంటాను. అతని రక్షణలోనే అతని నీడలోనే నేను జీవించాలి” ఆమె కలలకు లెక్కలేవు. ఆమె ప్రేమ నదీప్రవాహంలా కొనసాగింది.

ఒకరోజు సాయంత్రం తను ఎన్నడూ ఊహించని విధంగా వాసు ఎవరితోనో కాలక్షేపం చేయడం రుక్మిణి చూసింది. నోటివెంట మాటరాలేదు. ఒకేసారిగా తన కలలన్నీ చెరిగిపోయాయి. వాసునుండి తనకు మాత్రమే దక్కాలనుకొన్న వాటిని అతను మరొక స్త్రీతో పంచుకోవడం చూసి ఆమె తట్టుకోలేకపోయింది భరించరాని దుఃఖంతో అక్కడినుండి వెళ్లిపోయింది.

సుందరి పేరుకు తగ్గట్టే మిక్కిలి అందగత్తె తన వయ్యారి సొగసులను చూసి ఏ మగాడైనా అట్టే పడిపోతాడు. ఆమె మత్తుగొలిపే సౌందర్యానికి ఆకర్షితుడయ్యాడు వాసు. వంపులు తిరిగిన ఆమె దేహాన్ని ఒక్కసారైనా తాకాలని అతని కోరిక. ఆమెను సొంతం చేసుకొంటే అంతకంటే అదృష్టం లేదు అనుకొన్నాడు. ప్రతిరోజూ ఆమెతో షికార్లకు వెళతాడు

వాసు తనకు దూరమవుతాడన్న నభయంతో మరుసటిరోజు రుక్మిణి తనతో ఏంకాంతంగా మాట్లాడాలని అతనిని కోరింది. తడబడుతున్న మాటలతో రుక్మిణి గొంతు విప్పింది “వాసు! కోపం తెచ్చుకోకపోతే ఒక మాట చెబుతాను. నీవంటే... నీవంటే నాకెంతో ఇష్టం. ఎప్పటినుండో చెప్పాలనుకొన్నాను. నీ కమ్మని గొంతునుండి వినబడే సొంపైన పాటలను అలా వింటూనే ఉండాలని అనిపిస్తుంది. నీకు చేరువవ్వాలనుకొంటున్నాను. నీవు మంచి మనిషిగా మంచి కళాకారుడిగా అవ్వాలని నాకెంతో ఆశ. దానికోసం నీకేం కావాలన్నా చేస్తాను. నన్ను నీకు అర్పించుకొంటాను. జీవితాంతం ... నేను...నేను నీదాన్నవుతాను. అవును వాసు. నిన్ను విడచి ఒక్కక్షణం ఉండలేను. నీవు నాకు దూరమైతే నేను బ్రతుకలేను. నన్ను నమ్ము. నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను....” ఆమె ఇంకా ఏదో చెప్పాలని అనుకున్నంతలో, వాసు “ఏంటి ? ప్రేమా ? నేను నిన్ను ప్రేమించలేదే ! నిన్నొక ఫ్రెండ్‌గా చూసాను. అయినా నీవెక్కడ నేనెక్కడ ఎక్కడో కొండలలో పుట్టిపెరిగిన దానవు, నాతో నీకేటే ? ప్రేమట ప్రేమ. పిచ్చిపిచ్చిగా వాగకు. సర్లె ఎళ్లెళ్ళు”. అతని నోటినుండి వెలువడిన ప్రతీమాట బాకుల్లా రుక్మిణి హృదయాన్ని చీల్చుకుంటూ వెళ్లాయి. చివరికి మిగిలిన నమ్మకం కూడా లేకుండా పోయింది. అసలు లోకం అంటే ఎలా ఉంటుందో తన కళ్లారా చూసింది. కంటి నుండి వెచ్చని కన్నీరు ఆమె నున్నటి బుగ్గలపై జారుతూ నేలపైన పడ్డాయి. ఇంకేమీ మాట్లాడకుండా అక్కడనుండి కదిలింది ఉన్నట్లుండి వెనుదిరిగి, “వాసు ! నన్ను అసహ్యించుకున్నా పర్వాలేదు. కాని నీవు సుందరి వెంటపడకు. అది నిన్ను మోసం చేస్తుంది. నీ భవిష్యత్తు పాడవుతుంది. నామాట వింటావు కదూ”! అంటూ తన చివరి సలహాను ఇచ్చి అక్కడినుండి వెళ్లిపోయింది. తనకు కావలసిన ఉద్యోగం కూడా వాసుకొరకు వదిలేసుకొని కన్నీళ్లతో ఇంటిముఖం పట్టింది.

వాసుకు స్పృహవచ్చింది మూలుగుతూన్నడు. రుక్మిణి అతని వద్దకు వెళ్ళి, ” ఇప్పుడెలా ఉంది అని అడిగింది. వాసు కాసేపు తేరుకొని, “రుక్మిణీ ! మీరెందుకు నన్ను రక్షించారు. నేను చచ్చిపోవాలి. అందం వెంట పరుగులిడే నాకీ శిక్ష తప్పదు. అందరూ నన్ను ఛీదరించుకొన్నారు. సుందరి నన్ను ఛీ కొట్టింది. అందరూ నాకు నమ్మకద్రోహం చేసారు. నిన్ను కూడా చేతులారా దూరం చేసుకొన్నాను. నాకెవరూలేరు” అంటూ కంటతడిపెట్టాడు. రుక్మిణి హృదయం జాలితో నిండిపోయింది. ఆమె కళ్లల్లో ప్రేమ ఉట్టిపడంది. అతన్ని ఒల్లోకి తీసుకొని, “; ! చిన్న పిల్లాడిలా ఏడుస్తున్నావు నీకెవరూ లేరా నేను లేనూ ? జీవితం నుండే పారిపోతావా ” అతని తలను నిమురుతూ నెమ్మదిగా అంది “కాని, నేను నిన్ను చాలా బాధపెట్టాను. మన్నించమని అడగడానికి కూడా అర్హుడను కాను. అయినా కాని నీకు నాపైన జాలి కలిగిందా ?” తన ఆవేదననూ వ్యక్తం చేసాడు. భరిస్తుంది సమస్తము సహిస్తుంది. సమస్తమును విశ్వసిస్తుంది. ప్రేమ కీడులను లెక్కింపదు.. ప్రేమ సహనము కలది. దయకలది నిస్వార్థమైనది. నిజం చెప్పాలంటే ఇపుడు కూడా నీవు నా మదిలో పదిలంగా ఉన్నావు ?” అంటూ అతన్ని తన గుండెలకు హత్తుకొంది. ఆమె గుండెలలోని వేడిమి ? అతని బాధలూ భయాలూ అన్నీ మంచులా కరిగిపోయాయి. అతని మనసులో ఆశాపుష్పం మళ్లీ మొగ్గతొడిగింది. ముఖంపై అనందం వెల్లివిరిసింది.

***K Antony George***

**DEP - 37**

# ప్రజాస్వామ్య వ్యవస్థ

ప్రజాస్వామ్యం అంటే "ప్రజలచేత, ప్రజల కొరకు ఏర్పరచుకొన్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య ప్రభుత్వం" అంటారని అమెరికా 16వ అధ్యక్షుడయిన అబ్రహం లింకన్ గారు నిర్వచించారు. బ్రిటీషు విప్లవానికి ముందు అన్ని దేశాలలో రాజరిక ప్రభుత్వాలు అమలులో ఉండేవి. అధికారం మొత్తం రాజు చేతులలో కేంద్రీకృతం అయివుండేది. కొంతమంది రాజులు ప్రజారంజకంగానే పరిపాలించారు. కానీ మరికొందరు నిరంకుశత్వంగా పరిపాలించి వారి అధికారాన్ని దుర్వినియోగపరిచారు. ఎలా అంటే రాజు ఏ మతానికి చెందినవాడైతే ఆ మతం వారిని ఎక్కువగా ఆదరించేవారు. ఇతర మతాలవారిని నానాహింసలకు గురిచేసేవారు. ఎక్కువకాలం దుర్భరజీవితాన్ని ఏ ప్రజలు భరించలేదు. దుర్భర జీవితాలను గడుపుతున్న ప్రజలు విప్లవాలను లేవదీసి ప్రజాపభుత్వాలను ఏర్పరచుకొన్నారు.

పూర్వకాలంలో నాయకులు నిస్వార్థం, నిజాయితీ, సంస్కారం, దేశభక్తిని కలిగి ఉండేవారు. అందువలన వారు ప్రజానాయకులుగా పేరుపొందారు. ఆనాటి నాయకుల ప్రజాసేవ, దేశపురోభివృద్ధి వారి లక్ష్యాలుగా భావించేవారు. ప్రజలకోసం వారి జీవితాలను త్యాగం చేయటానికి కూడా వారు వెనుకంజ వేసేవారు కాదు. అలాంటి నాయకులు మనదేశంలో ఎంతోమంది ఉండేవారు. గాంధీ, నెహ్రూ, ప్రకాశం, బోస్, భగత్‌సింగ్ మొదలయిన ఎంతోమంది నాయకులు స్వాతంత్ర్య పోరాటంకోసం వారి జీవితాలను దేశసేవకు అంకితం చేశారు.

మన భారతభూమికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయింది. అయినా గణనీయమైన అభివృద్ధిని సాధించటంలో విఫలం అయింది. స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకొన్న మనదేశం అనేక సమస్యలతో నలిగిపోతుంది. కుల,మత,వర్గ, ప్రాంతీయ తత్వాలు చెలరేగుతున్నాయి. నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. గ్రామాలలోని ప్రజలు విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులకు గురిఅగుచున్నారు. అధికారుల లంచగొండితనం వలన కూలి, వ్యవసాయదారులనుండి విద్యార్థుల వరకు అందరూ ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తారస్థాయికి చేరుతుండటంవలన మధ్యతరగతి ప్రజల మనుగడ దినదినగండం అవుతున్నది.

పై సమస్యలన్నిటికీ కారణం మనదేశ రాజకీయ పరిస్థితులు, ప్రజాసౌఖ్యంకోసం ఏర్పడిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను కొల్లగొడుతున్నారు. నేటి రాజకీయ నాయకులు నేటివ్యవస్థలో డబ్బు, అధికారం, పలుకుబడి ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. డబ్బు ఉన్నవాడికొక న్యాయం, లేనివాడికి మరొక న్యాయం చెప్పడం ఈ ప్రజాస్వామ్యంలో ముఖ్యలక్షణం అయింది. ప్రజాస్వామ్యం అంటే నేటి రాజకీయ నాయకుల దృష్టిలో "A govt of the money, for the money, by the money" నిస్వార్థం, నిజాయితీ, సంస్కారం అనేవి నేటి రాజకీయ నాయకులలో మచ్చుకయినా కనిపించవు. ధనార్జన వారి కర్తవ్యం, దేశవినాశనం వారి అంతిమ లక్ష్యం.

"దేశమంటే ప్రజలు కాదోయ్

దేశమంటే స్కాంలోయ్"

అనేది నేటి రాజకీయ నాయకుల నినాదం. కోట్లాదిరూపాయల ప్రజాధనాన్ని భక్షించినవారు యోధులుగా చలామణి అవుతున్నారు. స్వార్థపరులు, సంస్కారహీనులు, కపట దేశభక్తిని ప్రదర్శించేవారు, చిలుకపలుకులు పలికి అమాయక ప్రజానీకాన్ని మోసం చేసి గొప్ప రాజకీయ నాయకులుగా రాణిస్తున్నారు. నిజాయితీపరులు, నిస్వార్థపరులు ఉండవలసిన పార్లమెంటు, అసెంబ్లీలు, హంతకులతోను, రౌడీలతోను, కపట మోసగాళ్ళతోను నిండుతున్నాయి. ఐదు సంవత్సరాల కాలంలో కోటీశ్వరులు కావటానికి ఏకైక మార్గం రాజకీయం అని భావించిన నేటినేతలు వ్యాపార దృష్టితో రాజకీయ ప్రవేశం చేస్తున్నారు. దేశ సమస్యల పట్ల అవగాహన, పరిపాలన సామర్థ్యం, దేశభక్తి, సాత్విక గుణం ఇలాంటివేవీ నేటి రాజకీయ సమరానికి అవసరం లేదు. డబ్బు, గుండాయిజం, పలుకుబడి, మాటకారితనం ఇవే నేటి

రాజకీయ ప్రవేశానికి అర్హతలుగా పరిగణించబడుతున్నాయి. దేశాన్ని సమర్థవంతముగా ముందుకు నడిపించవలసిన నాయకులలో ఎప్పుడయితే అవినీతి ప్రబలుతుందో అప్పుడు పైస్థాయి ఉద్యోగులకు కూడా ఈ అవినీతి అనే విషపదార్థం ప్రాకుతుంది. అవినీతి, అక్రమాలతోవారు, వారి అధికారాన్ని దుర్వినియోగం చేస్తుంటారు. ప్రజానాయకులలోని, పై అధికారులలోని అవినీతిని చూసి ప్రజలకు అందుబాటులో ఉండే క్రిందిస్థాయి ఉద్యోగులు, ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

ఈ అవినీతిపరులు, స్వార్థపరులు, గూండాలు, ఎక్కడినుంచో వచ్చినవారు కాదు. వారు ప్రజలలో నుంచి వచ్చినవారే. ప్రజలు తమ పవిత్రమైన ఓటు హక్కును వినియోగించి ఇలాంటి వారిని ఎన్నుకొంటున్నారు. అంటే ఈ అవినీతి, స్వార్థం ప్రజలలోనుంచి పుట్టుకొచ్చినవే. నేడు స్వార్థం అనే విషం మన సమాజంలోని ప్రజల నరనరాల్లోకి జీర్ణించుకొనిపోయింది. కనుక నేటి మన రాజకీయ, ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్థంగా తయారుఅవటానికి ప్రప్రథమంగా ప్రజలే బాధ్యత వహించాలి. భారతదేశం అభివృద్ధిని సాధించాలంటే మొదటిగా ప్రజలను విద్యావంతులను చేసి వారిలో చైతన్యం తీసుకొనిరావాలి. "ఎవరో వస్తారు ఏదో చేస్తారు' ' అని ఎదురు చూడటం మూర్ఖత్వం. ప్రతి ఒక్కరూ ఎవరికి వారే తమతమ హృదయాలను ప్రశ్నించుకొని సరి యైన నిర్ణయం తీసుకోవాలి. దేశపురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. భావితరాల వారికి ఆదర్శప్రాయంగా జీవించాలి. ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతలను గుర్తించాలి. హక్కులను అనుభవించటమే కాకుండా విధులను నిర్వర్తించాలి. వారి పవిత్రమైన ఓటుహక్కును సద్వినియోగపరచుకొని సరి అయిన నాయకులను ఎన్నుకోవాలి.

"నేటి బాలలే రేపటి పౌరులు" కాబట్టి వారి హృదయాలలో నిజాయితీ, నిస్వార్థం అనే మొక్కలను నాటితే దేశభవిష్యత్తు ఎంతో బాగుంటుంది. ఇప్పటి విద్యార్థులే రేపటి అధికారులు, నాయకులు. కావున వారిలో అభ్యుదయ భావాలను మొలకెత్తించటం ఎంతో అవసరం. విద్యాలయాలలో కేవలం పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా మంచిగుణవంతులుగా ఉపాధ్యాయులు విద్యార్థులని తీర్చిదిద్దాలి. ఒక ఉపాధ్యాయుడు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దగలడు. కావున విద్యార్థులను సరి అయిన మార్గంలో నడిపించవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే.

***P Vinaya Rangan***

**RMC 35**

# (అ) వినీతి

**ఏ దేశచరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం**
**నరజాతి చరిత్ర సమస్తం దరిద్రుల్ని కాల్చుకుతినడం --- శ్రీ శ్రీ**

ఈ దేశాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దడానికి కేవలం పదిమంది నీతిపరులుంటే చాలు. స్వామిదయనంద, స్వామి వివేకానందునిలాంటి వారు ఆనాడు ప్రజలనెంతో చైతన్యపరిచారు. గాంధి, నెహ్రూ, జయప్రకాష్‌గార్ల ఆశయ ఆదర్శాలకి నేటి నాయకులు తిలోదకాలు ఇస్తున్నారు. వారి సిద్ధాంతాలను కాలరాస్తున్నారు. దేశపురోగతిని పట్టించుకొనే నాధుడు కనుమరుగువుతున్నాడు.

మహనీయుల బాటలో నడిచి సర్వశక్తినంతమైన స్పృహ మన నాయకులలో రోజురోజుకూ దూరమవుతూ ఉంది. ఏ నాటికైనా దేశానికి యువకులే వెన్నుముకలు. అలాంటి యువకుల యువశక్తిని దేశానికి ఉపయోగపడేట్టుగా మనం ప్రణాళికలు చేయలేకపోతున్నాం. స్వార్థం మనిషికి అవసరమే. కానీ అదే జీవిత పరమార్థం కారాదు. 'సత్యాన్ని పలుకు ధర్మాన్ని ఆచరించు' అనే వేదవాక్కులు నేటి నాయకులకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. డబ్బుతో సుఖాలను పొందగలరేమో గానీ మహాత్ముల జాబితాలో చేరలేరు. శాంతి,

సహనం, సహజీవనాలే దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడే ఆయుధాలు.

స్వార్థానికి మారుపేరు అవినీతి, బంధుప్రీతి, అధికార దుర్వినియోగం, ఆశ్రిత పక్షపాతం. ఈ గుణాల వల్లనే నేడు దేశానికి ముప్పవాటిల్లబోతున్నది. అపారంగా ఉన్న వనరులను అమాంతంగా మింగుతూ దేశభవిష్యత్తు గురించి అంచనా వేయడం మూర్ఖత్వమే అవుతుంది. పేపర్ లీకేజిలో, తుపాను సహాయ ప్యాకేజీలో ఒకటేమిటి అన్ని వైపుల అవినీతి రావణకాష్టంగా దేశాన్ని కాల్చివేస్తున్నది. దేశ జవజీవాలను క్రుంగదీస్తున్న ఈ అవినీతిపై మరో ఉద్యమం, పోరాటం, విప్లవం రావాలి.

దేశప్రధానులను ముఖ్యమంత్రులే నిర్ణయిస్తుంటే మనం చదువుకునే రాజనీతి శాస్త్రాలకు విలువేముంది. 'నీతి నా జన్మహక్కు, దాన్ని సాధించితీరుతాను' -- అనే శుష్కనినాదం వలన ప్రయోజనం లేదు. కేవలం ప్రకటనలతోనే అవినీతి అంతమయితే అంతకంటే కావలసిందేముంటుంది. 'అధికారం అవినీతికి బాటవేస్తుంది' -- అని కౌటిల్యుడు చక్కగా చెప్పాడు. అధికారంలోకి రాకముందు అందరూ నీతి మాటలను వల్లించిన వారే. తనదాక వస్తే తెలుస్తుంది పదవి ఎంతటి తియ్యగా ఉంటుందో, అధికారం మనిషిని ఎలా తయారుచేస్తుందో అని.

1947లో చేసిన అవినీతి నిరోధక చట్టం మనల్ని ఆదర్శ భారతీయులను చేయలేకపోయింది. అవినీతి చట్టాలన్నీ అంతంత మాత్రమే పనిచేస్తున్నాయి. ఏనుగు లాంటి వాళ్లను వదిలి ఎలుకల్లాంటి వాళ్లను పట్టుకోవడానికి మన అవినీతి చట్టాలు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాయి. అవినీతిలేని రంగం దేశంలో అరుదుగా కనిపిస్తుంది. ప్రతి సంవత్సరం వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం, నల్లధనం జాబితాలో చేరిపోతూ ఉన్నది. కారణం రాజకీయ ప్రవేశాలకి గిరాకి పెరగడం. ఓటు విలువ పెరగడం, ప్రజలలో ఉదాసీన వైఖరి పెరగడం మొ॥వి.

ఓటును నోటుతో కొనే నాయకులలో తప్పలేదు. పుచ్చుకొనే వాడుంటే ఇచ్చేవాడు కూడా ఉంటాడు. తప్పెవరిది అనేది తేలదు. తప్పంతా దరిద్రానిది, దాస్యానిది. ప్రజాప్రతినిధిని కావాలంటే కోట్లాది రూపాయలు ఖర్చు అవుతున్నది. కోట్లు పెట్టి వస్తువును కొన్నప్పుడు దానిద్వార తిరిగి పెట్టుబడి, లాభం పొందవలసిందే కదా! అవినీతి చరిత్రగల నాయకుల ఏయేటి కాయేడు పెరుగుతున్నారంటే ముందున్న ప్రజాస్వామ్య మనుగడ ఎంతకష్టమో ఆలోచించండి.

దేశంలోని న్యాయవ్యవస్థను పటిష్టపరచవలసిన సమయం ఆసన్నమయినది. న్యాయవిచారణ ఆలస్యం అయ్యే కొద్ది అవినీతి రెట్టింపు అవుతున్నది. పత్రికలు నాయకుల కాళ్లకు సలామ్ చేయకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలి. అవినీతి నిర్మూలనకి ప్రజాచైతన్యం ఎంతో అవసరం. ఏ ఒక్కరి వలన ఇది సాధ్యంకాదు. ప్రజలలో మానసిక విప్లవం రావాలి. నిస్వార్థ నాయకుల నైతికబలం ప్రజలకు కొండంత అండగా ఉండాలి. ఎన్నికలలో కోరదగిన సంస్కరణలు ఎన్నో రావాలి. నూటికి నూరుశాతం ప్రజలు ఓటుహక్కును వినియోగించుకొనేట్లు చెయ్యాలి. ఓటు వేయడమే తెలియని వారు ఈ దేశంలో కోటికి పైగానే ఉంటారు.

దేశంలోని ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా తమతమ విధులను నిర్వర్తించాలి. ప్రజావాక్కుకి ప్రతినిధిగా ప్రభుత్వం పనిచెయ్యాలి. అందరూ అదే దారిన వెళుతున్నారు. నేనెంత -- అనే మానసిక వైఖరిని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు మార్చుకోవాలి. యువత తమ పాఠాలలో, పాఠశాలల్లో నేర్చుకొన్న అంశాలు జీవిత గుణపాఠాలుగా మార్చుకోవాలి. సమర్థత ఉండీ కూడా అవినీతిని శిక్షించకపోతే నేరమే అవుతుంది. అవినీతిని చూసి సహించే వాల్లంతా ఒక్కసారి ఆలోచించండి. మన ఉదాసీన వైఖరుల వల్లనే అవినీతి అన్ని దిశలకు వ్యాపించినది. మన మౌనం వాళ్లకి అంగీకారం కాకూడదు. పట్టిపట్టనట్టుండే మనస్తత్వం మంచిది కాదు. ఐక్యంగా అడుగుదాం. శాంతి, అహింసలతోనే అవినీతిని అంతమొందిద్దాం.

**"ఈ సురోమని మనుషులుంటే దేశమేగతి బాగు పడునోయ్"** -- గురజాడ.

*G. Sreedhar Reddy*
**NP 13**

# ఆత్మవిశ్వాసం

ప్రతి విద్యార్థిని, విద్యార్థి (ఏ వ్యక్తి అయిన) తమ మీద తమకు నమ్మకం ఏర్పరచుకోవాలి. మీరు చేసే ప్రతి పనిని పూర్తి విశ్వాసంతో చేయడం అలవాటు చేసుకోవాలి. విజయాలను సాధించే ఏ వ్యక్తి అయినా తన స్వయంకృషిపై అత్యంత ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉంటాడు. ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తి ఎన్నోసార్లు ఓటమి పాలుకావచ్చు. కాని అతడు ఓడిపోయినట్లు లెక్కకాదు. అతని మనసు లోని ఆశయం, లక్ష్యం ఓడిపోయినపుడు అతడు ఓడిపోయినట్లు లెక్క. ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తికి ప్రపంచమే ముందుంటుంది.

ఆత్మవిశ్వాసంతో ఉన్న వ్యక్తులు తప్పకుండా వారికి వచ్చిన చక్కని అవకాశాలను వినియోగించుకొంటారు. అపజయాలు ఎదరురైనపుడు క్రుంగిపోకూడదు. ప్రతి అపజయం మనకు మరింత కృషి చేయాలనే సూచిస్తుంది. జీవితంలో ప్రతి ఒక్కరూ అత్యంత పెద్దధ్యేయాలు కలిగిఉండాలి. విజయం సాధిస్తామనే నమ్మకం ఎప్పడూ కలిగి ఉండాలి. మీరు ఎంపిక చేసుకున్న లక్ష్యం సరైనదైతే మీ శక్తులన్నీ దానిపై కేంద్రీకరిస్తే మీరు విజయం సాధింపగలుగుతారు.

జీవితంలో ఎన్నో విజయాలను సాధించిన వారిని, పేరుపొందినవారికి ఇతరుల మన్ననలను పొందిన వారిని బాగా గమనించండి. ఒక విషయం వారిలో కొట్టొచ్చినట్టు కనబడుతుంది. వారికి వారి పనిపట్ల వాస్తవమైన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం రెండూ ఉంటాయి. మనం ఈ లక్షణాలను కలిగి ఉండాలి.

"కృషితో నాస్తి దుర్భిక్ష్యం" ప్రపంచ చరిత్రలో ఎంతోమంది కేవలం వారి ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో కృషి చేసి వారి జీవితాలను వారే మహోన్నతస్థాయికి తెచ్చుకున్నారు. పుస్తకాలు నెత్తిన పెట్టుకొని కొలనులో ఈతకొట్టి అవతల స్కూలులో చదువుకున్న "లాల్ బహదూర్ శాస్త్రి" ప్రధాని అయ్యారు. రైల్లో హార్మోనియం వాయించి పాటలు పాడే బిచ్చగాడు ప్రముఖ సంగీత దర్శకుడుగా మారాడు. అతనే "యం.పి. నయ్యర్" సామాన్యమైన రైతు కుంటుంబంలో పుట్టిన "జిమ్మికార్టర్" అమెరికా ప్రెసిడెంటు అయ్యారు.

వీరందరి పెట్టుబడి కేవలం ఆత్మవిశ్వాసం, కృషి. మీరు కూడా ఇంతకంటే గొప్ప పనులను సాధించే అవకాశం ఉంది. ఒక పనిని మీరు మీ స్వయంకృషితో సాధించినపుడు మీకు మీ మీద ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

మీరు మీ జీవితంలో ఏ విజయం సాధించడానికైనా మొదటి ఆయుధం మీ ఆత్మవిశ్వాసమే.

*I Rajesh*
RMY 37 70



## అమ్మబొమ్మ

తొమ్మిది వందల ఏభై మిలియనుల
తోబుట్టువుల సాక్షిగా చెబుతున్నాను
అవనీతలంలో ఆరోవంతు జనంమనం
అమెరికా సంయుక్త రాష్ట్రాల మీద ఆన
అందులో మూడోవంతులో
అందరం ముడుక్కుంటూన్నాం
మాండలికాల నాలుకలు చూసి
మాట్లాడుతున్న వేయిభాషల్లో
ఇంగితం ఇసుమంతైనా తెలీని
ఇరవై రాజకీయ పార్టీలను మేపుతున్నాము.
ప్రపంచంలో విశాలమైన
ప్రజాసామ్యం దేశం మనది
ముందుకు అడుగు వేస్తున్న
మొండి బండధైర్యం మనది
ప్రతి తలమీద బరుమోయలేని అప్పు
భవిష్యతులను కూడా బాధించేదీముప్పు
వేభై ఏళ్ళైన దేశమాతకు
ఏ దిక్కు చూచినా దిక్కుతోచదు.



**I Rajesh**
RMY 70

## అనుభవం

ఒక అడవిలో ఒక సింహము, ఒక గాడిద, ఒక నక్క కలిసి మెలిసి స్నేహంగా ఉన్నవి. ఒకనాడు మూడు జంతువులు వేటకు వెళ్లాయి. మూడూను ఆహారమును తెచ్చి ఒక చోట పెట్టినవి. "దీనిని భాగములు పంచు" యని సింహము గాడిదతో చెప్పెను. అలాగే మూడు చేసి, "నీ వాటా ఆహారము నీవు తీసుకో" అని గాడిద సింహముతో చెప్పెను. సింహము కోపంతో గాడిదమీద పడి దానిని చంపెను. తర్వాత నక్కను పిలిచి, "మాంసము భాగములు చేయుము"అని చెప్పినది. నక్క మంసమంతటినీ పెద్ద కుప్పగా చేసి దానిలోనుండి చిన్నముక్కను పక్కన పెట్టి ఏ కుప్పకావాలో తీసుకోమని సింహము నడిగెను. సింహము మిక్కిలి సంతోషించి పెద్దకుప్పను తాను తీసుకొనెను. తిన్న తర్వాత "ఇంత బాగుగా పంపిణి చేసితివి. ఇది నీకు ఎవరు నేర్పిరి ?" అని నక్కను అడిగెను. "అనుభవము వల్లే నేర్చుకున్నాను. అట్లు పంపిణీ చేయని గాడిద గతి ఏమయినదో చూచితిని గదా " అని నక్క జవాబు చెప్పినది.

**నీతి : "ఇతరుల అనుభవాలు మనకు గుణపాఠములు, వానిని గమనించినచో మేలు పొందుదుము.**

**M Pavan Kumar**
RMY 65

# కళాత్మక వ్రాత పరీక్షలు

ఈనాడు మనం పరీక్షల యుగంలో బ్రతుకుతున్నాం. నేటి భారతీయ విద్యావిధానంలో కే.జి నుంచి పి.జి వరకూ విద్యార్థి పొందిన విజ్ఞానాన్ని కేవలం వ్రాతపరీక్షల ద్వారా మాత్రమే నిర్ధారణ చేస్తున్నారు. విశ్వవిజ్ఞానాన్ని పుక్కిట పట్టగల మేధావులు కూడా వ్రాతపరీక్షల్లో విజయం సాధించలేకపోతున్నారు కారణం. వారు నేర్చుకున్న విషయ విజ్ఞానాన్ని నిర్ణీత సమయంలో నిర్మాణాత్మకంగా వ్రాయలేక పోవడమే.

వ్రాతపరీక్షలలో ఎన్నో కళాత్మక అంశాలున్నాయి. పాఠశాల స్థాయి నుంచి వాటిని అభ్యాసం చేయించకపోవడం మన ఉపాధ్యాయుల బలహీనత. కళాశాల స్థాయి అధ్యాపకులు కూడా ఈ నాటికి వాటిపై అవగాహన లేదనడం సత్యదూరం కాదు. విద్యార్థి వ్రాత పరీక్షలను అందంగా, ఆకర్షణీయంగా వ్రాయడం ఎలా పరీక్షల్లోని కళాత్మక అంశాలు ఏవి ? పరీక్షల విధానంలో దిద్దేవారి మనస్తత్వం ఎలా ఉంటుంది ? వ్రాతపరీక్షల్లో అత్యున్నత మార్కులను సాధించడం ఎలా ? వ్రాత పరీక్షల ద్వారా వ్యక్తమయ్యే మన వ్యక్తిత్వతత్త్వాలేవి ? మొదలైన కీలక అంశాల విషయ విశ్లేషణ సంబంధిగా ప్రస్తుతం వ్యాసం ఉంటుంది.వ్రాత పరీక్షల్లోని చక్కదనం ముచ్చటగా మూడు ప్రధాన లక్షణాలపై ఆధారపడి ఉంటుంది.

1. అందమైన చేతి వ్రాత .(Beautiful handwriting)
2. అమితమైన విజ్ఞానం (Powerful knowledge)
3. ఆకర్షణీయమైన రూపకల్పన (attractive Design)

పై మూడు లక్షణాలను నమపాళ్లలో విద్యార్థులు అనుసంధానించగలిగితే అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణతను సాధించడమేకాకుండా వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పొందగలరు. వీటిని వివరంగా పరిశీలిద్దాం.

**అందమైన చేతివ్రాత** : అందమైన చేతివ్రాత పరీక్షల్లో శిరోరత్నం వంటిది. అక్షరాలను అందంగా వ్రాయలేకపోవడం అభ్యాసం లేని దౌర్భాగ్యమే. గుండ్రని అక్షరాలలో అందం, ఆనందం, ఆకర్షణ శక్తిదాగి ఉంటుంది. దిద్దేవారి మననును ఆకట్టుకోగల మొట్టమొదటి గుణం అందమైన అక్షరాలు. చేతివ్రాతల ద్వారా తలరాతలను కూడా అధ్యయనం చేయవచ్చు. మనలోని విసుగు, ఇబ్బందులు, విలక్షణ లక్షణాలు, వినూత్న భావాలు, విప్లవాత్మక వ్యక్తీకరణ ధోరణలు మొ॥ భావాలన్నింటిని చేతివ్రాత ద్వారా నిర్ణయించవచ్చు.

పరీక్షలలో అక్షరాల నివేదనను గురించి విద్యార్థులు తెలుసుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి. ముందుగా విద్యార్థులు వ్రాసే అక్షరాల పరిమాణం లో శ్రద్ధ తీసుకోవాలి. కొందరుచాల సన్నని అక్షరాలు వ్రాస్తారు. దృష్టిలోపంగల పరీక్షకులు ఈ అక్షరాలను మెచ్చరు. చీమ కళ్లలాంటి అక్షరాలు విద్యార్థుల మార్కులను తప్పక తగ్గిస్తాయి. అలా అని సోడాగుళ్లలాంటి అక్షరాలను వ్రాయడం వలన కూడా అనర్థమే జరుగుతుంది. దిద్దేవారి కటాక్ష వీక్షణమే నేటి విద్యార్థుల ప్రతిభకు నిదర్శనాలు అవుతున్నాయి. వ్రాతలో అక్షరాలను పదసమూహాలుగా చేసి వ్రాయడం ఒక కళ. అక్షరాలు కలిస్తే పదాలు. పదాలు కలిస్తే వాక్యాలు. వాక్యాలు వ్రాసేటప్పడు పదాలను సమూహాలుగా చేసి వ్రాయాలి. పదవిభజన తెలుసుకోవాలంటే తిరిగి పదాంశ విజ్ఞానం విద్యార్థులకు తెలిసి ఉండాలి. పదాలను ఇష్టమొచ్చిన చోట విరగొట్టితే విపరీత అర్థాలు వస్తాయి.

ఉదా ॥రామునితో కపివరుడు - రామునితోక పివరుడు

ఇఈఎపలం గూడి - ఇఈఎప లంగూడి

పద విభజనలో ప్రత్యయాల పరిశీలన చాలాముఖ్యం. పదాన్ని అంటుకొనే ప్రత్యాయాలు ఉండాలి. మనం వ్రాసే ప్రతి అక్షరానికి ప్రాణముంటుంది. అక్షరాల్లో ప్రాణప్రదమైన అందాన్ని కాపాడడంలోనే విద్యార్థుల ప్రతిభ దాగి ఉంటుంది. విద్యార్థులు వ్రాసే అక్షరదోషాలు కోకొల్లలు. పరీక్షకులు పద దోషాలను సహించగలరు గానీ అక్షర దోషాలను సహించలేరు. లిపి దోషంలేని ప్రతులు చాలా అరుదుగా ఉంటాయి. విద్యార్థుల భావాన్ని ఆవిష్కరించినంత అందంగా భాషను సంస్కారవంతంగా వాడడంలేదు. భాషకి భావానికి వాక్కుకి అర్థానికి ఉన్నంత సంబంధం ఉంటుందని విద్యార్థులు గ్రహించడంలేదు. భాషాప్రమేయాలు తెలుసుకోకుండా పరీక్షలు వ్రాస్తున్నారు.

**2. అమితమైన విజ్ఞానం** : వ్రాతపరీక్షల్లో అతి ప్రధాన అంశం తగిన విషయపరిజ్ఞానం పొంది ఉండడం. విద్యార్థుల గుణగణాల పరిశీలనకి వారు నేర్చిన విజ్ఞానం గీటురాయిగా నిలుస్తుంది. చదివిన ప్రతి అంశాన్ని వ్రాతలో చూపించలేరు కానీ వ్రాసిన ప్రతి అంశం వెనుక తమతమ ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలు దాగి ఉంటాయి అనే సత్యాన్ని విద్యార్థులు గ్రహించాలి. పేపరు దిద్దుతున్నంత సేపు అద్భుత పదజాలాన్ని అనన్య సామాన్య విశ్లేషణా సామర్థ్యాన్ని విద్యార్థులు ప్రదర్శించాలి.

లౌకిక ప్రపంచంలో ప్రతి అంశాన్ని భాషద్వార మాత్రమే వ్యక్తం చెయ్యాలి. మౌఖిక వాగ్వ్యవహారం గాలిలో కలిసిపోతుంది. లిపిలో నిక్షిప్తమైన భావాలు చరిత్రకు పునాదులుగా నిలుస్తాయి. ప్రతి వ్రాతపరీక్ష విద్యార్థుల భావనాబలం. భాషా సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక అంశాల విషయ ప్రదర్శన కూడా పదాలు వాటి కూర్పు ద్వారానే వ్యక్తం చెయ్యాలి. అలాగే చారిత్రక, కళా, సాంస్కృతిక , సామాజిక అంశాల విశ్లేషణ కూడా పెదవులు వ్యక్తం చేసే పద సమూహం పైనే ఆధారపడి ఉంటుంది. పెదవి దాటే పదాలే మనిషి భావాలని నిర్ణయిస్తాయి. అందుకే పెదవి దాటితే పెన్నదాటుతుంది అంటారు. ఈ అంశాలని వ్రాతలోకూడా స్పష్టంగా పరీక్షించవచ్చు. వ్రాత పరీక్షల్లో ప్రత్యక్షమయ్యే లిపి దోషాలు అన్నిఇన్ని కావు. లిపిదోషానికి ప్రధాన కారణం ఉచ్చారణ దోషమే. పదాంశ విజ్ఞానం, ధ్వని విజ్ఞానం తెలియకపోతే లిపిదోషాలని పరిహరించలేము. మన పద ఉచ్చరణ సామర్థ్యాన్ని 'ఫోనోగ్రఫి' ద్వారా పరీక్షించుకుంటే నూటికి 80 దోషాలు కనిపిస్తాయి. విద్యార్థులు పదాలను విని మాత్రమే పలుకుతున్నారు. కానీ లక్షరాల ఉచ్చారణను అనుసరించడంలేదు. గొంతెత్తి చదివే అభ్యాసం, కోల్పోయినాము. శబ్దించకుండా విషయాన్ని నేర్చుకోవచ్చు కాని ఉచ్చరణ-లిపి నైపుణ్యాలను సాధించలేము.

విషయ సేకరణలో కూడా నేటివిద్యార్థులు తగిన శ్రద్ధానక్తులు చూపడం లేదు. కేవలం పాఠ్యపుస్తకాలకు మాత్రమే వారి మేధ పరిమితం చేసుకొంటున్నారు. ఒకొక్కసారి ఇష్టంలేని పాఠాలు వారికి విసుగును కలిగిస్తున్నాయి. సంబరాన్ని భరించినంతగా వారు సహనాన్ని భరించడంలేదు. నేటి పాఠ్యాంశాలు జీవన పాఠాలను నేర్పడం లేదన్నది వారికున్న ఏకైక (అప) నమ్మకం. చదువులో దోషంలేదు. చదవడంలో దోషముంది. పాలతో మూతి కాలినవాడు మజ్జిగను ఊది తాగినట్లు మాదిరిగా నీకు ఉపయోగపడని చదువులు సమాజానికి ఉపయోగపడవని చెప్పడం అవుతుంది. కొవ్వొత్తితో అన్నం ఉడికించలేనట్లే కొద్దిపాటి మార్కుల ధ్యేయంతో చదువుల సారాన్ని అర్థం చేసుకోలేము. ఉన్నత ఆశయ, ఆదర్శాల కోసం బ్రతికే వాళ్లెప్పుడు ఈ మార్గంలో పయనించరు.

విషయ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడంలో ఉపాధ్యాయ, అధ్యాపక మేధావుల పాత్ర ఎంతో ఉంది. దుర్వ్యసనాలకు బానిసైపోతున్న కొడుకును చూచి తండ్రి ఎంత కుమిలిపోతాడో నా శిష్యుడు అజ్ఞానం అనే ఊబిలో కూరుకొనిపోతున్నా అశక్తుడిగా చూస్తున్నానే అని బాధపడాలి. గ్రుడ్డి గురువు చెవిటి విద్యార్థిగా గురుశిష్య సంబంధాలుండకూడదు. వారి వ్యక్తి సామర్థ్యాలే జాతి ప్రగతికి రథచక్రాలు. వారి బుద్ధి విన్యాసాలే ప్రజాస్వామ్య పరిరక్షణ ఆయుధాలు. వారి మహోన్నత ఆశయ ఆదర్శాలే ఖండ ఖండాంతర కీర్తి చంద్రికలు. క్షేత్రబీజ న్యాయంగా అధ్యాపకులు విజ్ఞాన బీజలను విద్యార్థుల హృదయ క్షేత్రాలలో నాటిన నాడు ఫలాలు అమృతోపమానంగా ఉంటాయి.

**3. విషయ నివేదన** : మనోభావాలను భాషద్వార అక్షరబద్ధం చేయడం మహత్తర కళ. వ్రాతపరీక్షల్లో ఈ విషయాన్ని విద్యార్థులు చాలా అశ్రద్ధ చేస్తారు. నేర్చుకున్నది వ్రాయడమే కదా అని చులకన చేస్తారు. పొందవలసినన్ని మార్కులు పొందలేరు. అత్యున్నత శ్రేణి మార్కులు సాధించాలంటే ఈ విభాగాన్ని శ్రద్ధగా పరిశీలించాలి. విషయ నివేదనలో ఎన్ని కళాత్మక అంశాలున్నాయో విద్యార్థులు కూడా తగిన ఆసక్తి చూపించరు. దిద్దేవారి మన శ్చాంచల్యాన్ని నివారించి వారి అభినందనలు పొందడానికి ఈ విభాగం తోడ్పడుతుంది. దిద్దేవారి మనస్తత్వం గురించి విద్యార్థులు తెలుసుకోవాలి. దిద్దేటప్పుడు వారి ఆగ్రహ, అనుగ్రహ భావనలు, వారి ఉచితానుచిత క్రియావైఖరులు వ్రాతప్రతులపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయో విద్యార్థులు అధ్యాపకుల నుంచి నేర్చుకోవాలి.

వ్రాతప్రతులు దిద్దేవిషయంలో పరీక్షకులందరూ సమాన ప్రమాణాలనే పాటిస్తారు. కాని వారి ఆంతరంగిక అభిప్రాయాలలో తరతమ భేదాలు కనిపిస్తాయి. అందమైన వ్రాత కొందరిని ఆకర్షిస్తుంది. కొందరు విషయ విశ్లేషణను మెచ్చుకొంటారు. విషయ ప్రతిపాదనలో విద్యార్థుల రూపకల్పనని అందరూ మెచ్చుకొంటారు.

విద్యార్థుల్లో చాలామంది సమాధానాలను

పొడవుగా వ్రాయాలనుకొంటారు. అడిగిన దానికంటే రెట్టింపు సమాధానాలు వ్రాస్తారు. మంచిదే. వాటిలో ఎన్ని నిజాలు ఉన్నాయన్నది గమనించాలి. జవాబుల్లో గజాలకంటే నిజాలే చాలా ముఖ్యం. పొడవైన సమాధానాలకు మంచి మార్కులు కేవలం యాదృచ్ఛికంగానే వస్తాయి. అక్కడ నిజాలు లేకుంటే "వీడు నన్ను మోసం చేస్తున్నాడు" అని దిద్దేవాడు గ్రహిస్తాడు. ఆ ఫలితం మిగతా సమాధానాలపై ఉంటుంది. అలాగే 30 పంక్తుల సమాధానం వ్రాయవలసిన చోట 10 పంక్తుల సమాధానమే వ్రాస్తే పరీక్షకులు తృప్తిపడరు. "ఇక్కడ ఇంకా వ్రాయవలసి ఉంటుంది కదా" - అని వారి భావన. సమాధానం పొడవులేదనే భావం మార్కులను తగ్గించి వేయడానికి దారితీస్తుంది. కాబట్టి జవాబుల్లో అతి, అనతి రెండూ అనర్థదాయకాలే. ఏ ప్రశ్నకి ఎన్ని గజాల (పంక్తుల) సమాధానం అడిగారో, అందులో ఎన్ని నిజాలుండాలో తెలుసుకొని వ్రాయాలి. సమాధానాల్లో గజాలను నిజాలను సమపాళ్లలో పోషించాలి. వీటి పోషణను కళాత్మకంగా నివేదించినపుడే అత్యున్నత మార్కులను విద్యార్థులు పొందగలరు. ఈ అంశంపై నేనిచ్చిన శిక్షణ ద్వారా తెలుగులో 170 మందికి 160 మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు (చూ. ఫలితాలు 1995-96) 90 మార్కులు పైబడి 9 మందికి వచ్చాయి. ఆ జట్టు (బ్యాచ్) వారు అందరికి కేవలం తెలుగులోనే అత్యధిక మార్కులు వచ్చాయి. అందుకే వ్రాత పరీక్షలో పాటించవలసిన క్రింది నియమనిబంధనలు మెలుకువలు గురించి ప్రతి విద్యార్థి విద్యార్థినులు తెలుసుకోవాలి.

**1. మార్జిన్ లైన్ :** పేపరుకు మూడు వైపుల మార్జిన్ పాటించాలి. ఎడమ ప్రక్కన 3 సెం॥మీ పైన, కుడి ప్రక్కన 1 సెం॥మీ. వంతున మార్జిన్ వదలాలి. స్పష్టమైన మార్జిన్ లేకపోతే మార్కుల కూడికలో తప్పులు వస్తాయి. పెన్సిళ్లతో దిద్దేవారు వేసి కూడే మార్కుల్లో ఈ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. మౌంటులోని ఫొటో ఎంత అందంగా ఉంటుందో మార్జిన్స్ లోపల ఉండే చేతి వ్రాతకూడా అంతే అందంగా ఉంటుంది. పేపర్లు దిద్దేవారి చూపు ఎప్పుడు పరిమిత ప్రదేశానికి మాత్రమే పరిమితమై ఉంటుంది. అంటే పై మార్జిన్‌లోని రెండుపంక్తులు, క్రింది మార్జిన్‌లోని రెండు పంక్తులు కుడివైపు మార్జిన్‌లోని చివరిపదాలపై బలమైన చూపు పడదు. ఒక్కొక్క పర్యాయంపై స్థానాల్లోని విషయాన్ని పూర్తిగా విస్మరించడం కూడా జరుగుతుంది. మొక్కుబడిగా దిద్దేవారి చేష్టలు పై విధంగా ఉంటాయి. ఇందువలన జరిగే నష్టాన్ని విద్యార్థులే భరించాలి. చెప్పిన విధంగా మూడువైపుల మార్జిన్ పాటిస్తే 10% అదనం మార్కులు పొందగలరు. కేవలం చక్కటి అభ్యాసం ద్వారా ఈ లోపాన్ని విద్యార్థి అధిగమించ వచ్చు.

**2. వ్రాత పంక్తులు :** విద్యార్థినీ విద్యార్థులు వ్రాసే వ్రాతపంక్తులు సమాంతర రేఖలుగా ఉండాలి. పైకి, క్రిందికి వ్రాలకూడదు. వాలిన వ్రాతపంక్తుల బట్టి విద్యార్థుల ప్రవర్తనను లెక్కించవచ్చు. పంక్తికి పంక్తికి మధ్య ఒక సెం॥మీ వ్యవధి తప్పక ఉండాలి. అప్పుడే దిద్దేవాడికి ఆ వ్రాత అందంగా కన్పిస్తుంది. 20 పంక్తులు మాత్రమే వ్రాసే అలవాటు కూడా వస్తుంది. కొంతమంది ఒకే పేజిలోనే దాదాపు 40 పంక్తులు సమాధానం వ్రాస్తారు. ఇది దిద్దేవాడి అభినందనలను ఏ మాత్రం అందుకో లేదు. పైగా విసుగును కూడా కలిగిస్తుంది. పంక్తుల్లో పద సమూహము పాటించాలి. ప్రతి పంక్తికి 6-8 పదాలకంటే మించకూడదు.

వ్రాతపంక్తుల్లో దిద్దుళ్లు కొట్టివేతలుండకూడదు. విషయం పట్ల విద్యార్థులకు ఉండే ఏకాగ్రత, నిశ్చలత్వం ఇక్కడ అర్థమౌతుంది. అనివార్యమైతే అందంగా కొట్టివెయ్యాలి. అధికంగా ఉండే కొట్టివేతలు, దిద్దుళ్ళు విద్యార్థుల గందరగోళం గజిబిజి మనస్తత్వాలని బట్టి అధ్యాపకులు మార్కులు వేస్తారు.

**3. ప్రశ్నలను సూచించడం :** విద్యార్థులు మార్జిన్ వెలుపల సూచించిన ప్రశ్నల సంఖ్యలను అనుసరించే అధ్యాపకులు సమాధానాలను దిద్దుతారు. ఒక్కొక్క పర్యాయం సమాధానాలు సరి అయినవే ఉంటాయి కానీ ప్రశ్న నెంబరు తప్పుగా ఉంటుంది. వేగంగా దిద్దేటప్పుడు నెంబరుకు అనువైన సమాధానం కాదని దానిని కొట్టివేస్తారు. ప్రశ్నల నెంబర్లు మార్జిన్ వెలుపల స్పష్టంగా కనిపించే విధంగా ఉండాలి. మార్జిన్ లోపల ఎలాంటి ప్రశ్నల నెంబర్లుండరాదు. ప్రశ్న నెంబరు ఒక్కసారి వ్రాస్తే సమాధానం పూర్తి అయ్యేంతవరకు దాన్ని ఎక్కడా వేయకూడదు. కొంతమంది ఒకే ప్రశ్న నెంబరు పేజి మారినప్పుడల్లా వేస్తూ ఉంటారు. ఇది చాలా నష్టాన్ని కలిగిస్తుంది. ప్రతి ప్రశ్నకి రోమన్ లెటర్స్‌తో సహా నెంబర్లు వెయ్యాలి.

**4. ప్రశ్నల అనుక్రమము :** ప్రతిభగల విద్యార్థులెప్పుడు ప్రశ్నల వరుసను అనుసరించే సమాధానాలు వ్రాస్తారు. దిద్దేవాడి మనసుకు ఆనందాన్ని ఇచ్చే అంశాలలో ఇది ఒకటి. ఒకే రోమన్ లెటర్‌లో అంశాలన్ని ఒకే చోట ఉండాలి. అదనపు ప్రశ్నలు చివర వ్రాయకూడదు. దిద్దేవారికిది చాలా విసుగును కలిగిస్తుంది. మార్కులను గణించడంలో చిక్కులు వస్తాయి. పేపర్‌పై ప్రశాంత దృష్టి ఉండదు. సకాలంలో దిద్దలేకపోతున్నానని భావిస్తాడు.

నాలుగు చెడ్డపేపర్లు కలిగించే విసుగు ఉత్తమంగా వ్రాసిన ఐదవపేపర్‌పై పడుతుంది. చెడ్డవాడి తప్పులకి మంచివాడు బలికావలసి ఉంటుంది. క్రమం ప్రకారం వ్రాస్తూ నెంబరింగ్ జాగ్రత్తగా వెయ్యాలి.

**5. పేరా విభజన** : వర్ణనాత్మక సమాధానాల్లో పేరావిభజన తప్పనిసరిగా ఉండాలి. ఒక అంశానికి చెందిన అంశాన్ని ఒక చోట వ్రాయడమే 'పేరా' అంటారు. పేరాగ్రాఫ్ ప్రారంభం ఎప్పుడు పేజి మధ్య నుంచి ప్రారంభించాలి. వీలు మేరకు పేరాను 6-8 పంక్తులకు పరిమితం కావాలి. ఒక పేజీలో మూడుపేరాలుండం అభిలషణీయం.

**6. ప్రారంభ సమాధానాలు** : ప్రశ్నలకి సమాధానాలు పేజి ప్రారంభంలోనే మొదలుపెట్టాలి. ముఖ్యంగా వ్యాసరూప సమాధానాల్లో ఈ అంశం విధిగా పాటించాలి. చాలామంది విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన ఉండదు. 1/4 వంతు పేజిలో కూడ వారు సమాధానలు ప్రారంభిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. వేగంగా దిద్దేటప్పుడు రెండు సమాధానాలకు ఒకే చోట మార్కులు వేసే అవకాశముంది. పేజి చివర మీరు వేసిన ప్రశ్న నెంబరు పై దిద్దేవాడి దృష్టి పడకపోవచ్చు. సమాధానం పూర్తి కాగానే "ఇక్కడికి సమాధానం పూర్తి అయింది" - అని తెలిపే ఏదేని సూచనను చెయ్యాలి. సాధారణంగా గురుకుల విద్యార్థులు (Residential students) మార్జిన్ నుంచి మార్జిన్‌కు అడ్డగీత గీస్తారు. ఇది చాలా మంచిపద్ధతి.

**7. శీర్షికల ఆకర్షణ** : కథకు రచయిత పెట్టిన పేరు కథాంశానికి ప్రతినిధిగా ఉంటుంది. అలాగే విద్యార్థులు వ్రాసే సమాధానాలకు ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు శీర్షికలుగా నిలుస్తాయి. విద్యార్థులు దీర్ఘప్రశ్నలని సంక్షిప్తంచేసి ప్రశ్న నెంబరుకి ఎదురుగా వ్రాయాలి. చిన్న ప్రశ్నలకైనా శీర్షిక చాలా మేలు చేస్తుంది. శీర్షికలుండడం వలన దిద్దేవాడికి ఇక ప్రశ్నపత్రం చూసే అవసరం రాదు. శీర్షిక లేకుంటే మీరు చేసే వర్ణన ఏ ప్రశ్నకు జవాబు అవుతుందో ఎగ్జామినర్ పత్రంలో వెతుకులాడు కోవాలి.

**8. ఇంకును ఎంపిక చేయడం** : వ్రాత పరీక్షలలో మనం వ్రాసే అక్షరాలు కాంతిమంతంగా ఉండాలి. దృష్టిలోపం ఉండే అధ్యాపకులకు స్పష్టంగా కనిపించేటట్లు ఉండాలి. అప్పడే కొన్న పెన్నుతో వ్రాసే అక్షరాలు తేలిక (Light) గా కనిపిస్తాయి. సరిగా కనిపించని అక్షరాలను దిద్దేటప్పుడు అధ్యాపకులు చాలా విసుక్కొంటారు. చక్కని ఫ్లో (Flow) అవుతున్న ఇంకు పెన్నునే వాడాలి.

**9. సమయపాలన** : వ్రాతపరీక్షకులకోసం విద్యార్థులకు కేటాయించే సమయం మూడుగంటలు. ఈ సమయంలో ప్రతిక్షణం చాలా విలువైనది. పరీక్షలకు ముందే విద్యార్థులు ప్రశ్న పత్రానికి చెందిన Blue - Print గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. దీని ప్రకారమే పరీక్షలకు తయారుకావాలి. బ్లూ ప్రింట్ నమూన (Model) ఇలా ఉంటుంది.

| Roman | Content | No. of | No. of | Marks | Time | No. of | Syllabus |
|---|---|---|---|---|---|---|---|
| I | Essay Question | 4 | 3 | 30 | 40 | 4 (5) | Prose |
| II | Short answer | 8 | 4 | 24 | 60 | 4 (6) | Peotry |
| III | Contents | 6 | 4 | 24 | 60 | 4 | Only |
| IV | Oneward | 22 | 22 | 22 | 20 | 1 | Prose+Peotry |

పరీక్షలను సమగ్రంగా వ్రాయడానికి పైపట్టిక ప్రతి విద్యార్థికి తెలిసి ఉండాలి. ఏ జవాబు ఎంత సమయంలో వ్రాయాలో, ఎంత నిడివి ఉండాలో పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు. మొత్తం ప్రశ్న పత్ర స్వరూప స్వభావాన్ని ఈ పట్టిక తెలియజేస్తోంది.

సమయాన్ని బట్టి వ్రాతలో వేగాన్ని, మందాన్ని సమపాళ్లలో పోషించి అభిలాషణీయంగా ఉండేటట్టు చూడాలి. చాలామంది విద్యార్థులు అప్పడే నేర్చుకొన్న అంశాలని తామెక్కడ మరిచిపోతామోనని వేగంగా వ్రాసి సమయాన్ని మిగిలించుకొటారు. పరీక్ష సమయం దగ్గరపడుతూ ఉన్నప్పడు కూడా కొందరు చదువుతూనే ఉంటారు. విద్యార్థులలోని చంచల స్వభావానికి తార్కాణం. ఇటువంటి పద్ధతి తిని కక్కడంలాంటిదే కానీ జీర్ణించుకుపోయిందిగా ఉండదు. మేధావులకు జ్ఞానం జీర్ణమై పోతుంది బుద్ధిమంతులకు జ్ఞానం జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. బుద్ధిహీనులకు జ్ఞానం తినగానేకక్కేసే విధంగా ఉంటుంది.

విద్యార్థులలో చాలామందికి పరీక్షల సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం తెలియదు. 2-30 ని॥కే పేపరిచ్చి తాపీగా వెళతారు. ఇది మంచి అలవాటు కాదు. సమయంల మిగలడం అనివార్యమైతే వ్రాసిన సమాధానాలను పునఃపరిశీలన చేయడం మంచిది. ఏకధాటిగా 2-30 ని॥ వ్రాసిన పరీక్షలో భాషా, భావ సంబంధందోషాలు తప్పక ఉంటాయి. వాటిలోకొన్నింటినైనా సంస్కరించుకోవచ్చు.

సమయం చాలకపోవడం ద్వారా వ్రాసే సమాధానాలలో భావ, భాష, లిపి సంబంధ దోషాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఇలాంటి సమయంలో వ్రాయదలుచుకొన్న అంశాలను ముఖ్యాంశాల రూపంలో వరుసగా క్రిందికి వ్రాయాలి.సమయాభావం వలన ఈ విధంగా వ్రాసి ఉంటారని దిద్దేవాళ్లు గ్రహించగలరు. సమయం మిగులుతుందనుకున్నప్పుడు వ్రాతకు ప్రాధాన్యతనిచ్చి వ్రాయండి. అంతేగానీ పేపరిచ్చి వెళ్లిపోవడంలో పొందే ప్రయోజనం శూన్యం.

**10. సంపూర్ణ సమాధానాలు** : ప్రశ్నపత్రంలో అడిగిన మేరకు మాత్రమే విద్యార్థులు సమాధానం వ్రాయాలి. సాంకేతిక, విజ్ఞాన, వైద్య శాస్త్ర పరీక్షలలో సమాధానాలు రానప్పుడు, మనసులో లేనప్పుడు వాటిని వదిలివేయడం మంచిదే. అయితే సామాజిక, సాహిత్య సంబంధి పరీక్షలు వ్రాసేటప్పుడు ప్రాథమిక దత్తాంశం (Primary data) లేకపోయినా గౌణదత్తాంశం (Secondary data) వ్రాసినా దిద్దేవాళ్ల సానుభూతిని పొందవచ్చు. అందువలన ప్రశ్నను వదలకుండా అడిగినా మేరకు బలహీన సమాధానాలనైనా విద్యార్థులు వ్రాయగలిగి ఉండాలి.

**11. ప్రశ్నపత్ర పరిశీలన :** ప్రశ్నపత్రం అందిన వెంటనే విద్యార్థులు ఏకాగ్రతతో క్షుణ్ణంగా చదవాలి. ప్రశ్నలో అడిగిన అంశం ఏమిటో బాగా గుర్తుంచుకోవాలి. అవసరం అనుకుంటే క్రిందగీత గీసుకోవచ్చు. ప్రశ్నలలో ప్రశ్నార్థక పదాలను ముఖ్యంగా పరిశీలించాలి. ఉదాహరణకి గుణదోషాలు, తారతమ్యం, భేదసాదృశ్యం, విశ్లేషణ, సోదాహరణం, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు, ఎలా, ఎవరు, ఏమిటి మొ॥ పదాలు గమనించే సమాధానం వ్రాయడానికి సిద్ధంఅవ్వాలి. ప్రశ్నార్థక వాచకాలని గమనించక వ్రాసిన సమాధానాలు దిద్దేవాళ్లకి అసందర్భంగాను, అసంగతంగాను కనిపిస్తాయి.

ప్రశ్నలను తప్పుగా చదువకోకూడదు. భౌతికశాస్త్రంలో 'స్పర్శకోణాన్ని, సర్పకోణంగా చదవడంవల్ల సిలబస్‌లోనిది కాదని వదిలేస్తారు. విద్యార్థులు మధ్య మధ్యలో కొట్టి వేసే నగం, పూర్తి సమాధానాలన్ని ప్రశ్నార్థకవాచకాలని గమనించకుండా వ్రాసిన సమాధాలని తెలుస్తుంది

**12. కలగూరగంప** : అవసరమనుకొన్న చోట సమాధానాలను పట్టిక, డయాగ్రమ్, బొమ్మల రూపంలో వ్రాయవచ్చు. బొమ్మలని, రేఖాంశాలని, డయాగ్రమ్స్‌ని పెన్సిళ్లతోనే వేయాలి. శాస్త్ర సాంకేతికాది పరీక్షల్లో, బొమ్మలు, రేఖాచిత్రాలు ప్రాధాన్యతను విద్యార్థులు మరవకూడదు. పేజీవర్ణన కంటే పాతికపేజీలో వేసే బొమ్మ చాలా విలువైందిగా ఎగ్జామినర్ గ్రహిస్తాడు. అవగాహనికి దూరంగా ఉండే విశ్లేషణ కంటే అర్థమయ్యే పాయింట్ల రూపంలోని సమాధానాలు అందంగా ఉంటాయి. చక్కగావాడిన సైడ్ హెడ్డింగ్స్, సబ్ హెడ్డింగ్స్, కొటేషన్స్ అండర్‌లైన్స్ మొ॥ అంశాలు దిద్దేవారి మనసును ఆకర్షిస్తాయి.

కొన్ని పరీక్షల్లో ప్రశ్నలకి, సమాధానాలు ప్రశ్నపత్రంలోనే ఉంటాయి. ప్రశ్నలోకి ప్రశ్నార్థకాన్ని తీసివేస్తే అది స్టేట్‌మెంట్ అవుతుంది. ఆ స్టేట్‌మెంట్స్‌ని కొన్ని సమాధానాలు వ్రాసేటప్పుడు ఉపయోగించకోవచ్చు.

ఉదా ॥ తెలుగులో సందర్భాలు, ప్రతి పదార్థపద్యాలు మొ॥వి. సందర్భానుసారంగాను వీటిని కొన్ని సమాధానాల్లో కొటేషన్స్‌గా వాడుకోవచ్చు.

**ముగింపు** : సమాధాన పత్రాలను పర్యవేక్షకులకు(Invigilaters) ఇచ్చేముందు గమనించవలసిన అంశాలివి. ఈ అంశం కూడా కీలకమైనదే. మొత్తం సమాధాన పత్రాన్ని స్థూలంగా పేజీలను త్రిప్పిచూడడం అడిగిన మేరకు జవాబులు వ్రాశారో లేదో చూడాలి. జవాబుల వరుసక్రమాన్ని పరిశీలించాలి. అడిషనల్స్ తీసుకున్న వరుసలో అమర్చారో లేదో గమనించాలి. సమయం ఉంటే సమాధానాలో దోషనివారణ చెయ్యాలి. పర్యవేక్షకునికి ఇచ్చేముందు పరీక్ష నెంబరును చెక్‌చేసి ఇవ్వాలి. అన్ని శుభలక్షణాలతోనే పరీక్షవ్రాశాను అనే సంతృప్తి మీ మనసు పొంది ఉండాలి. చివరి నిమషంలో మాత్రమే చిరునవ్వుతో సమాధాన పత్రాన్ని ఇచ్చి సంతోషంగా పరీక్ష హాలునుంచి బయటకు రావాలి.

***Dr Veeram Reddy Gopala Reddy***
**DEPT. OF TELUGU**



# సృజనాత్మకతకు నిదర్శనమీ సుద్దముక్కలు

## వార్తల్లో లొయొలైట్. (ఈనాడు వారి సౌజన్యంతో)

సంకల్పం ఉండాలనే సృజనాత్మకత చాటుకునేందుకు ఎన్నోదారులున్నాయి. చాక్‌పీసు (సుద్ద) ముక్కతో అందమైన ప్రతిమల రూపకల్పన, సున్నితమైన పెన్సిల్‌లెడ్‌లో కళాత్మక రూపాలను రూపొందించారు నగరానికి చెందిన మండా శ్రీనివాసరావు 'శిలలపై శిల్పాలు చెక్కినారు, మానవాళ్లు సృష్టికే అందాలు తెచ్చినారు. అన్న రీతిలో సుద్దముక్కను సైతం అద్దాల బీరువాలో పదిలంగా దాచిపెట్టుకోదగిన బొమ్మగా మరల్చవచ్చని శ్రీనివాసరావు నిరూపిస్తున్నాడు. శ్రీనివాసరావు ఓ సుద్దముక్కను తీసుకుని 'జీవితంలో అన్నిటా ఓడిపోయి, దిగాలు పడుతూ తలను రెండు మోకాళ్ల మ్యలో పెట్టుకొని చేతులు ముడుచుకున్న వ్యక్తి బొమ్మను ఆకర్షణీయంగా మలచాడు. (కుడి నుండి మొది రూపం) ఆ తరువాతి బొమ్మలో మంచినీళ్లు తెస్తున్న ఓ మహిళా రూపం, మూడోబొమ్మలో వయ్యారి నెమలి రూపాన్ని హృద్యంగా మలిచాడు. నాలుగో బొమ్మలో శేషుడు, ఐదో బొమ్మలో గొల్లభామలను చూడచక్కగా ఎక్కడా లోపం లేకుండా నైపుణ్యంతో కూడుకున్నవిగా ఉన్నాయి. గొల్లభామ చంకలో ఓ చిన్న పిల్లవాడు ఉన్నట్టుగా చెక్కటం కూడా అతడి నైపుణ్యానికి నిదర్శనమే ! బొమ్మలు చెక్కేటప్పుడు ఏ మాత్రం ఏకాగ్రత లోపించినా మరోసారి ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. ఓ తల్లి తన బిడ్డకు పాలిచ్చి ఓదారుస్తున్న దృశ్యం కూడా సునిశిత బుద్ధితో చెక్కిందే! పెనుబాముల కలయిక కూడా కళాత్మకంగా ఉంది. ఇంచుమించు ఇవే బొమ్మలను పెన్సిల్‌లెడ్‌లపై కూడా మలచాడు. చాక్‌పీస్‌తోనే లింకుల గొలుసును కూడా శ్రీనివాసరావు రూపొందించాడు.

శ్రీనివాసరావు స్వగ్రామం కృష్ణాజిల్లా పెదముత్తేవి. పది సంవత్సరాల నుండి నగరంలోనే ఉంటున్నారు. ఇతని తండ్రి వెంకటేశ్వరరావు లారీ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. లొయోలా కళాశాలలో రెండో సంవత్సరం ఇంటర్ మీడియట్ చదువుతున్న శ్రీనివాసరావు తనకు చిత్రలేఖనం ఇష్టమని చెప్పాడు. 7వ తరగతిలో ఉండగా చిల్డ్రన్స్ డే సందర్భంగా జరిగిన చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని బహుమతి పొందాడు. లొయోల కళాశాల ఆధ్వర్యంలో నడుస్తున కళాదర్శినిలో డ్రాయింగ్, పెయింటింగ్ కోర్సును చదువుకుంటూన్నాడు.



# "మన స్వాతంత్ర్యం"

15-8-97న జరుపుకున్న స్వతంత్ర్య స్వర్ణోత్సవం గూర్చి నేను రాస్తున్నాను. అసలు స్వాతంత్ర్యము అనే దానికి అర్థము తెలీకుండా ఈ స్వర్ణోత్సవాలు జరుపుకుంటే, మన స్వేచ్ఛకు అర్థము మారిపోతుంది. అసలు స్వేచ్ఛ, స్వతంత్రత అంటే ఏమిటి ? అనే దాని గూర్చి ఆలోచిస్తే ఇప్పుడు భారతదేశ స్వాతంత్ర్యానికి దానికి చాలా తేడా ఉంటుంది.

రెండు వందల ఏళ్ళ క్రితం బ్రిటిష్ వారు భారతదేశానికి వ్యాపార నిమిత్తమై వచ్చారు. అలా వచ్చి వర్తకం చేసి, అధికారాన్ని సంపాదించి, మన దేశంలో సంపదను, సొమ్మును దోచుకొని వాటిని మళ్లీ మనకు అమ్మేవారు. మన భారతీయులను ఎంతో హిసించారు. కాని కొన్ని వందలమంది మహానుబావుల ప్రాణత్యాగం ఫలితంగా మనకు 15-8-1947 స్వాతంత్ర్యము. వచ్చింది. కాని ఆ విధంగా వచ్చిన స్వాతంత్ర్యము స్వేచ్ఛను మనము ఎలా ఉపయోగించుకుంఉంటున్నాం. ఒక్కసారి ఆలోచించుదాం. స్వతంత్ర్యము రాకముందు వచ్చిన తర్వాత పరిస్థితులను గూర్చి తెలుసుకుందాం

బ్రిటిష్ వారు మన దేశాన్ని దోచుకొన్నారు. వారు దోచుకుంటున్నప్పుడు దోచుకుంటున్నారు అని తిరుగుబాటు చేసి, సత్యాగ్రహాలు చేసి మన స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాం. కాని సంపాదించి ఏం చేసారు. కొందరు స్వార్థ రాజకీయ నాయకుల చేతులలో పెట్టి, మన దేశాన్ని అప్పుల్లో ముంచాం. ఆ రాజకీయ నాయకులు మాత్రం ఏం తక్కువ తిన్నాం కనుక బ్రిటిష్‌వారి మాదిరిగానే స్వదేశ సంపదను తీసుకువెల్లి స్విస్ బ్యాంకులలోను, విదేవీ వ్యాపారుల చేతుల్లో భారతదేశాన్ని పెట్టి, వారు ప్రశాంతంగా నిద్రపోతుంటే చూస్తూనే ఉన్నాం. ఇదేనా మన స్వాతంత్ర్యము.

బ్రిటిష్ వారు భారతస్త్రీలను అవమానించి, బట్టలు ఊడదీయించి, మనభంగం చేసి, కొంతమందిని చంపేస్తే, మనం మాత్రం చూస్తూ బ్రిటిష్ వారే కాదు మా దేశ మహిళలను మేమూ అవమానించగలం, మేమూ మానభంగం చేయగలం మేమూ చంపగలం అని ఆ పనులన్నీ చేస్తున్నాం. చేయిస్తున్నారు. ఇదేనా స్వాతంత్ర్యము.

మనలో కుల, మత, జాతి విభేదాలను బ్రిటిష్ వారు సృష్టించి మన దేశం వాళ్లు ఒకరితో ఒకరం కత్తులతో, బాంబులతో నరుక్కొని చస్తుంటే, ఎంతోమంది ప్రాణత్యాగ ఫలితంగా, స్వాతంత్ర్యం వస్తే మనలో కొంతమంది రాజకీయ నాయకులు కూడా వారిలాగే కులం, మతం అని గొడవలు సృష్టిస్తుంటే మనలని మనమే నరుక్కొని చస్తున్నాము. ఇదేనా మన ప్రజాస్వామ్యంనాడు మహానుభావుడైన చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు ఏమంటు వ్రాశారో ఈ పద్యము.

"భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ,
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి"

అని వ్రాశారు కాని ఈ పద్యాన్ని మొత్తం మార్చేశారు. ఆ పద్యము రూపురేఖలే మారిపోయి

భరతఖండంబు చక్కని పాడియావు
అందులో పేదలు లేగదూడలై గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు పేదవారి మూతులు బిగియగట్టి"

ఇలా తయారయింది. ఈ పద్యాన్ని ఇలా చదువుకుంటేనే ఇప్పటి భారతదేశ పరిస్థితికి చక్కగా సరిపోతుంది.

భారతదేశ సంప్రదాయం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏమైనా, ఎక్కడయినా కనబడితే ఎంతో సంబరపడతాను.భారతీయులలో ఇంకా మిగిలి ఉన్న సంస్కృతిని చూడాలంటే గ్రామాలలోకి వెళ్ళాలి. చక్కగా ముగ్గులు పెట్టడం, చక్కగా ముస్తాబవడం (అంటే చక్కగా మన సంస్కృతికి తగ్గట్టుగా) , ఇలాంటివి చూడవచ్చు. కాని పట్టణాలలో చూస్తే మాత్రం భారతదేశం ఎంత వెనుకబడిపోయిందో చూడొచ్చు. మొదట ఆదిమానవులు బట్టలు లేకుండా తిరిగేవారు. ఆ తర్వాత ఆకులనీ, బట్టలలాగ కట్టుకునేవారు. ఆ తర్వాత ఆధునిక మానవుడు తయారుచేసిన బట్ట ఫలితంగా నిండుగా చక్కగా కనబడుతున్నాం. కాని మన దేశ అభివృద్ధి కొరకు విదేశీ అలవాట్లు నేర్చుకొని, ఆ బట్టలను చిన్నది చేసి మళ్లీ ఆదిమానవుల దశకు పోతున్నాము. అది మన సంప్రదాయం కాదు, మన సంస్కృతి అసలేకాదు. కాని భారతదేశానికి ఇంకా గడ్డుకాలమే కాని మంచిరోజులు ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూడవలసివస్తున్నది.

భారతదేశం స్వతంత్ర స్వర్ణోత్సవానికి మన దేశం పరిస్థితులు ఇలా ఉంటే, ఇక షష్ఠి పూర్తి (60 సంవత్సరాలు) కాలం వచ్చేసరికి ఎలా ఉంటుంది. అప్పటికైన స్వార్థంమాని, దేశాన్ని ప్రగతిపథంలో నడిపించి, అభివృద్ధిని సాధించటానికి ప్రయత్నిద్దాం.

మన దేశానికి వచ్చిన స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛగానే ఉంచండి. విచ్చలవిడిగా మాత్రం కాదు.

**T D Johnson**
RMY 50

# పాదం మోపితే ప్రాణాలు తీసే మందుపాతరలు

